వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 26, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




2లో...

# గ్యాస్ పైపు లైన్ లీకేజీ

గీసుకొండ ఏప్రిల్25 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కీర్తినగర్(కట్ట మల్లన్న)కాలనీ వద్ద శుక్రవారం రాత్రి గ్యాస్ పైప్ లైన్ లీకేజ్ ఏర్పడటంతో మంటలు చెలరేగాయి. వరంగల్ నగరానికి గ్యాస్ సరఫరా చేయడం కోసం మెగా కంపెనీ కొద్ది రోజుల క్రితం




2 లో..

# విలీనానికి కమిటీ..

# విరమించిన.. సమ్మె

- 11శాతం పిఆర్ సి, కార్మిక సంఘాల ఎన్నికలకు అంగీకారం
- 32 డిమాండ్లపై సుదీర్ఘ చర్చ
- ఆర్టీసీ కార్మికుల సంబరాలు
- రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సులు
- తొలగిన ప్రయాణికుల ఇబ్బందులు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త : దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచని డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మూడు రోజులు నిర్వహించిన సమ్మె ఎట్టకేలకు శుక్రవారం అర్ధరాత్రి ముగిసింది. పలు డిమాండ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ అంగీకరించటంతో కార్మిక సంఘాల నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఈనెల 22న సమ్మె ప్రారంభిం చారు. 13 గంట ల పాటు సుదీర్ఘ చర్చలు జరిపిన అనం తరం ఈనెల 24 అర్ధరాత్రి చర్చలు ఫలిం చడంతో సమ్మె కు బ్రేక్ పడింది. శనివారం ఆర్టీసీ బస్సులు యధావిధిగా తిరిగాయి. దీంతో మూడు రోజులపాటు ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు ఉపశమనం పొందారు. ఒకవైపు శుభకార్యాలు మరోవైపు వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రయాణించాలంటే ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు వాహనాల యజమానులు డబుల్ చార్జీలు వసూలు చేయడంతో ప్రయాణికులు బెంబేలెత్తారు.



2 లో..

# గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన అవసరం

**కలెక్టర్ దివాకర టి.ఎస్**

**170 చట్టం అమలులో నిర్లక్ష్యం వద్దని అధికారులకి హెచ్చరిక**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించే అధికారులు గిరిజన చట్టాలు,1/70 యాక్ట్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, వాటి అమలులో ఎలాంటి నిరక్ష ్యల్లి వహించకూడదని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీస్, అటవీ, రెవెన్యూ అధికారులకు గిరిజన చట్టాలు,1/70 యాక్ట్ పై ఆయన దిశానిర్దేశం చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం, భూ బదిలీ నియంత్రణ చట్టాలపై క్షేత్రస్థాయిలో స్పష్టమైన అవగాహనతో పనిచేయాలని సూచించారు. చట్టాల అమలులో పారదర్శకత పాటించి, గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఐటీడీఏ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



2 లో..

# బాధితులకు తక్షణ న్యాయం అందాలి

- -పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి..
- -విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు...
- -నెలవారీ నేర సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతిభద్రతలు, కేసుల దర్యాప్తు పురోగతిపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.

**-దర్యాప్తులో వేగం బాధితులకు భరోసా...**

సమావేశంలో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్ (తీవ్రమైన), నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ మరియు మిస్సింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమగ్రంగా

## విలీనానికి కమిటీ.. విరమించిన సమ్మె

### మొదటి పేజీ తరువాయి..

ఆర్టీసీ కార్మికుల సమ్మె విరమణతో బస్సుల్లో ప్రయాణానికి మార్గం సుగమమైంది. వరంగల్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడడం నల్లగొండ జిల్లాలో మరో కార్మికుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం తో ప్రభుత్వము వెంటనే దిగివచ్చి చర్చలు చేసింది. ఆర్టీసీ కార్మికుల సంఘాల నాయకులతో మంత్రుల కమిటీ సభ్యులు ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్, లక్ష్మణ్ కుమార్ చేసిన చర్చలు ఫలించాయి. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2021, 2025 వేతన సవరణలు, ఆర్టీసీ కార్మిక సంఘాల పునరుద్ధరణ ఈ మూడు డిమాండ్లపై ప్రతిష్టంబన నెలకొంది. ఎట్టకేలకు మంత్రుల కమిటీ ఈ డిమాండ్లకు అంగీకరించింది. 2021 వేతన సవరణకు సంబంధించి ఏడు శాతంతో మొదలై చివరకు 11 శాతం మేరకు మంత్రులు ప్రతిపాదించిన ఫిట్మెంట్ కు కార్మిక సంఘాల నేతలు ఒప్పుకున్నారు. కార్మిక సంఘాలను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించేందుకు కూడా మంత్రుల కమిటీ అంగీకరించింది. మిగిలిన డిమాండ్లు ఆర్టీసీ బోర్డు ఎండి ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని మంత్రులు చెప్పడంతో కార్మిక సంఘాల నేతలు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయించి ప్రక్రియ ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం ప్రక్రియ అమలు జరిగినప్పటికీ తెలంగాణలో మాత్రం బ్రేక్ పడింది. తెలంగాణలో గవర్నర్ ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేశారు. విలీనం ఎలా చేయాలో తేల్చేందుకు ప్రభుత్వము ఈనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ లోపు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో తెలంగాణలో ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ నిలిచిపోయింది. తిరిగి ఆర్టీసీ కార్మికుల సమ్మెతో సమస్య కొలిక్కి వచ్చింది. కార్మికుల సమ్మె విషయంలో ప్రభుత్వము ప్రారంభంలో కొంత కఠినంగా వ్యవహరించినప్పటికీ శంకర్ గౌడ్ ఆత్మహత్య, మరో ఇద్దరు కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరపక తప్పలేదు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఓకే చెప్పటంతో ఉమ్మడి డిపోల ముందు కార్మికులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఎన్నికల్లో గెలిపించిన నేపథ్యంలో వారికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పలు రాజకీయ పక్షాల నాయకులు, కార్మిక సంఘాల నేతలు కోరుతున్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చుతూ విలువైన సేవలను అందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం అమలులో ప్రభుత్వము ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. చర్చలతో, హామీలతో సమస్యలకు తాత్కాలిక పరిష్కారం చూపకుండా శాశ్వత పరిష్కారం చూపేలా ప్రధాన డిమాండ్లన్నీ అమలు చేయాలని కోరుతున్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు శనివారం అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఏది ఏమైనప్పటికీ కార్మికుల పోరాటానికి ఫలితం దక్కింది.

## సెల్ఫ్ ఏనుమరేషన్ సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

జనగణన ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఏనుమరేషన్ విధానాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న సెల్ఫ్ ఏనుమరేషన్ కార్యక్రమంపై శనివారం ఐడీఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సంప్రదాయ విధానంలో ఇంటింటికీ వచ్చే గణన అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా, ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆన్‌లైన్ ద్వారా తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విధానం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు ఖచ్చితమైన సమాచారాన్ని అందించే అవకాశముంటుందని తెలిపారు. సెల్ఫ్ ఏనుమరేషన్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, ఆస్తులు, గృహ సౌకర్యాలు వంటి కీలక సమాచారాన్ని ప్రజలు స్వయంగా నమోదు చేయడం వల్ల తప్పులు దొర్లే అవకాశం తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగత సమాచారాన్ని నేరుగా అధికారిక వెబ్ పోర్టల్ లేదా మొబైల్ యాప్‌లో నమోదు చేయడం వల్ల గోప్యత మరింత భద్రంగా ఉంటుందని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో నమోదు చేసిన డేటా వేగంగా, సురక్షి తంగా భద్రపరచబడుతుందని వివరించారు.

సెల్ఫ్ ఏనుమరేషన్ నమోదు ప్రక్రియను వివరిస్తూ, ప్రభుత్వం ప్రకటించిన అధికారిక వెబ్‌సైట్ లోకి వెళ్లి మొబైల్ నంబర్ లేదా ఆధార్ నంబర్‌తో లాగిన్ అవ్వాలని తెలిపారు. తదుపరి తెలుగు లేదా అనుకూలమైన భాషను ఎంపిక చేసుకుని, మ్యాప్‌లో నివాసాన్ని జియో ట్యాగ్ చేసి, గృహ మరియు కుటుంబానికి సంబంధిం చిన మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాలన్నారు. వివరాలను సరిచూసుకుని సబ్మిట్ చేసిన తర్వాత మొబైల్‌కు వచ్చే ఎస్ఈ ఐడి ను భద్రపరచుకుని, ఇంటింటి సర్వేకు వచ్చే గణాంక సిబ్బందికి చూపించాలని సూచించారు. ప్రతి కుటుంబం ఒక మొబైల్ నంబర్‌ను మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందని, ఈ సేవ పూర్తిగా ఉచితమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయలేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గణాంక సిబ్బంది నేరుగా ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు.

జనగణన దేశాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియగా పేర్కొంటూ, ప్రజలు అందించే ఖచ్చితమైన సమాచారం ఆధారంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించ బడతాయని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పైపు లైన్ లీకేజీ..

### మొదటి పేజీ తరువాయి..



పైపు లైన్ ఏర్పాటు చేసింది. కీర్తినగర్ కాలనీలో పైపు లైన్ లీకేజీ ఏర్పడ టంతో మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు వరంగల్ లోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నించారు. అయిన మంటలు ఎగిసిపడుతుండడం తో జాన్ పాక్ వద్ద మెగా కంపెనీ నిర్వాహకులు గ్యాస్ సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. గీసుగొండ తహసీల్దార్, సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు



గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ మండలంలోని పెద్ద గ్రామమైన మచ్చాపూర్ కు చెందిన ఆశ కార్యకర్త బిల్ల రాధిక భర్త మహేష్"లు తమ వంతు సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. వీరు మచ్చాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో వినూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వీరు గ్రామంలో కిరాణం, కూరగాయల విక్రయ దుకాణాన్ని నిర్వహిస్తున్నారు . సాధారణంగా వినియోగదారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను కోరడం సహజం అయితే వాటి వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తమ వద్దకు వచ్చే వినియోగదారులకు ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా బట్టతో తయారుచేసిన సంచులను పంపిణీ చేస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తమ సొంత ఖర్చులతో గుడ్డ సంచులను తయారు చేయించి అందిస్తున్నారు. అలా చేయడమే కాక ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ కిరాణా సామానుకు, కూరగాయలను తీసుకోవడానికి వచ్చే వినియోగదారులకు క్లాత్ తో తయారైన సంచులు వెంట తెచ్చుకోవాలని చెప్పుతారు. ఈ సందర్భంగా రాధిక దంపతులు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవడం అందరి బాధ్యత అని మా వంతు ప్రయత్నంగా మేము ఉచితంగా గుడ్డతో తయారైన సంచులను అందిస్తున్నామని తెలుపుతున్నారు. ఈ విధంగా అందరూ ప్రయత్నిస్తే మన గ్రామానికి ప్లాస్టిక్ రహిత గ్రామంగా పేరు వస్తుందన్నారు. డిపిఓ అభినందనలు : ఆశా కార్యకర్త రాధిక మహేష్ లు సమాజానికి ఉపయోగపడే వినూతన కార్యక్రమాన్ని చేపట్టినందుకు వీరికి జిల్లా పంచాయతీ అధికారి "కటకం కల్పన" ఫోన్లో అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఉద్యోగుల పిల్లలు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి

### మణుగూరు ఏరియా డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 24

సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో భద్రాద్రి స్టేడియం, పి.వి కాలనీ, మణుగూరు ఏరియా నందు ఈ నెల 28నుంచి వచ్చే నెల 22 వరకు సింగరేణి ఉద్యోగుల బాలబాలికలకు (18 సంవత్సరాల లోపు) పలు క్రీడలలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించబడునని ఏరియా డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి రోజు ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు అలాగే సాయంత్రం 5.00 గంటల నుండి 7.00 గంటల వరకు శిక్షణ నిర్వహించబడునని అన్నారు. ప్రతి క్రీడలో సుమారు 20 నుంచి 25 మంది బాలబాలికలకు 25 రోజులవరకు శిక్షణ ఇవ్వబడునని, ఈ శిక్షణ శిబిరంలో ఫుట్ బాల్, అథ్లెటిక్స్, వాలిబాల్, కరాటే మరియు బాస్కెట్ బాల్ విభాగాలలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనునట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 28న సాయంత్రం 5.00 గంటలకు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చే ప్రారంభించడం జరుగుతుందన్నారు. పిల్లలు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగేందుకు దోహదపడే ఇట్టి శిక్షణ శిబిరంలో సింగరేణి ఉద్యోగులు తమ పిల్లలను అధిక సంఖ్యలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో చేర్పించి ఈ వేసవి క్రీడా శిబిరాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు

## అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే



**కొడకండ్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

కొడకండ్లలోని అంగన్వాడి కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు కూడా నిర్వహించారు. ఎంపిడివో నాగశేషాద్రి సూరి, స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ పాల్గొన్నారు అంగన్వాడీ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహార పదార్థాలను తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. పౌష్టికాహారలోపం సమస్య నిర్మూలనే ప్రజాపాలన ధ్యేయంఅని కొడకండ్ల సర్పంచ్ దూలంమమత సతీష్‌గౌడ్ అన్నారు. మాతా శిశు సంక్షేమంకోసం నిరంతరం ప్రభుత్వం కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సరళ, అంగన్వాడి టీచర్లు ఉప్పల సరిత, మంజుల, మహమూద, ఏఎన్‌ఎం సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నిర్మూలనకు అందరు సహకరించాలి

**రఘునాథపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

మలేరియా నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని మేకలగట్టు గ్రామ సర్పంచ్ ఇల్లందుల రవి, ఉపసర్పంచ్ పండుగ హరీష్ కోరారు. శనివారం



రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో ప్రపంచ మల్లేరియా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మురికి కాలువలు, నీటి గుంటల్లో మందు స్ప్రే చేసి దోమల నివారణ చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన జీవితం అనే నినాదంతో మలేరియా నిర్మూలనకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వైద్యసిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలుచేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ ఎంపీటీసీలఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడంవల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రైతులు ఎన్నోకష్టాలు పడి పండించిన ధాన్యం కొనుగోళ్లు కాకపోవడంతో మార్కెట్ యార్డుల్లో నిల్వలు పెరిగిపోతున్నాయని, వర్షాలు పడితే పంటనష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే రైతులనుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఉపాధిహామీని సద్వినియోగం చేసుకోవాలి



**నర్మెట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయాన్ని పొందాలని అడిషనల్ డిఆర్డిఓ చంద్రశేఖర్ అన్నారు. కట్ట పనులను శనివారం పరిశీలించిన ఆయన సిబ్బందికి, కూలీలకు పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో భూగర్భజలాలు పెరిగేవిధంగా పనులు చేపట్టాలని, జీవాల, కోళ్ల, పశువులషెడ్ల నిర్మాణాలు అవసరం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉదయం ఏడుగంటల లోపే పనులకు హాజరుకావాలని ఫోటోలు దిగాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ వేసవిలో కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయనవెంట సర్పంచ్ లింగాలహైమా రమేష్, ఎంపీడీవో కావ్య శ్రీనివాస్, ఎంపీఓ ఆకుల వెంకట మల్లికార్జున్, ఏపీఓ రమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య బిక్కు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజును పరామర్శించిన ఝాన్సీరెడ్డి

**దేవరుప్పుల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు తల్లి ఇనుముల లక్ష్మి ఇటీవల మృతిచెందగా శనివారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి నాగరాజుతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి నాగరాజు తల్లి లక్ష్మీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. అనంతరం నాగరాజు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, ప్రజాప్రతినిధులు, మండలపార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బావిలోపడి ఉపాధి కూలీ మృతి

**దేవరుప్పుల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

ఉపాధి పనులకు తనభర్తతో కలిసి వెళ్లిన వివాహిత యువతి



నీరుతాగేందుకు వ్యవసాయ బావి దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలోపడి మృతి చెందిన సంఘటన దేవరుప్పుల మండలం కోలుకొండలో చోటుచేసుకుంది. దేవరుప్పుల ఎస్ఐ కూర సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... కోలుకొండ గ్రామానికి చెందిన పన్నీరు రాజు తన భార్య వైదేహితో కలిసి శనివారం ఉదయం ఉపాధి పనులకు వెళ్లినట్టు తెలిపారు. వైదేహికి దాహం వేస్తుండగా నీరు తాగేందుకు వ్యవసాయ బావివద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిందని ఆయన వెల్లడించారు. స్థానికులు గమనించి కొనఊపిరితో ఉన్న వైదేహిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. వైదేహితల్లి రేణుక ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సృజన్‌కుమార్ పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమార్కులపై కొరడా ఝులిపించిన పోలీసులు

## 40 బస్తాల బెల్లం రెండు బస్తాల పటిక 10 లీటర్ల గుడుంబా పట్టివేత



**నెల్లికుదురు ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

అక్రమ వ్యాపారస్తుల పై పోలీసులు కొరడా ఝులిపించారు శనివారం మండల కేంద్రం మీదుగా అశోక్ లేలాండ్ ట్రాలీ తో పాటు ప్యాసింజర్ ఆటోలో అక్రమ వ్యాపారులు 2 లక్షల 14 వేల రూపాయల విలువగల 20 క్వింటాల నల్ల బెల్లం 100 కేజీల పట్టిక పది లీటర్ల గుడుంబా తరలిస్తుండగా అక్రమ వ్యాపారులు స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు మండలంలోని పార్వతమ్మ గూడెం వద్ద పట్టుబడ్డారు వారిని పట్టుకొని సరుకును స్వాధీనపరుచుకున్నారు విచారణ చేయగా అక్రమ రవాణా దారులు జాటోత్ విశాల్, జాటోతు సునీల్, వాంకుడోత్ గణేష్, మహమ్మద్ అమీర్ గా తెలిపారని వీరు కర్ణాటక రాష్ట్రం బీదర్ నుండి నల్ల బెల్లం,పటిక తెచ్చి వాటితో గుడుంబా తయారు చేసి మండలంలోని చుట్టుపక్కల తండాలకు సరఫరా చేస్తున్నారని తేలినట్లు పోలీసులు తెలిపారు వీరిపై కేసు నమోదు చేసుకొని సంబంధిత వాహనాలను స్వాధీనపరచు కొన్నారు నలుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఒకరు పరారీలో ఉన్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు

## గ్రామ శివారులో గుర్తు తెలియని శవం లభ్యం.

**గీసుగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త.**



కొనాయమాకుల గ్రామ శివారులో శిరీష బాబురావు యొక్క మక్కజొన్న చేనులో వేప చెట్టు కింద ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం కనపడింది. వివరాలలోకి వెళితే దాదాపు 30 నుండి 35 సం: వయస్సు కలిగిన ఎరుపు రంగు ఫుల్ షర్ట్, తెలుపు రంగు బనియన్ నలుపు రంగు జీన్ ప్యాంట్ ధరించి ప్యాంట్‌కు బెల్లం రంగు బెల్ట్ రెడ్ బక్కల్ కలిగి మెడలో, కుడి చేతికి నడుముకు ఎరుపు దారం ఉంది. సుమారు 5 అ 6 అంగుళాలు ఎత్తు కలిగి చామనచాయ రంగు కల మగ వ్యక్తి శవం లభ్యమయింది. గ్రామపంచాయతీ కార్యదర్శి కోనాయమాకుల ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చ్యూరీలో భద్రపరచడం జరిగింది. ఇతని గురించి తెలిసిన వారు ఎవరైనా గీసుగొండ పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించగలరని ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్ తెలిపారు. ఫోన్ నెంబర్స్: 8712685240 సి.ఐ. 8712685250 ఎస్ ఐ. 8712685031లకు తెలియచేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# రేషన్ బియ్యం మాయం ఒకరిపై కేసు నమోదు

**దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

మండలంలోని చలపర్తిలో గిడ్డంగిలో రేషన్ బియ్యం మాయంపై ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు శనివారం జిల్లా సౌరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి వెల్లడించారు. ఈ నెల 22న దుగ్గొండి మండలంలోని చలపర్తి గ్రామంలో ఉన్న గిడ్డంగి గోదామును హెడ్‌ఆఫీస్ టాస్క్ ఫోర్సు సివిల్ సప్లయ్ డీఎం, టెక్నికల్ స్టాఫ్ తనిఖీ చేశారు. తనిఖీలో గోదాములో ఉన్న ప్రజాపంపిణి బియ్యం రికార్డుల ప్రకారం వంద క్వింటాళ్ల బియ్యం తక్కువగ ఉన్నట్లు తెలింది. సుమారు వాటి విలువ రూ.4లక్షలు ఉంటాయి. నిల్వ ఉన్న బియ్యం తక్కువ రావడంపై గోదాం మేనేజర్ స్వప్న, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత లను కోరగా వారు సరైన సమాదానాలు ఇవ్వల ేదని మేనేజర్ సంధ్యారాణి పేర్కొన్నారు. వారిద ్దరిపై స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సంధ్యారాణి తెలిపారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు

**నర్సంపేట,ఏప్రిల్ 25,ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణ వాస్తవ్యులు 6వ వార్డు స్థానికులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రీ"శే పరుచూరి గిరిధర్ రావు శనివారం మరణించగా వారి మృతిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పరామర్శించారు.ఈ పరామర్శలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,స్థానిక వార్డు కౌన్సిలర్ పొన్నాల నరసింహా రెడ్డి,19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి తదితరులు పాల్గొన్నారు.




# దోమల నివారణతోనే మలేరియా విముక్తి

**-మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి...**

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక మాట్లాడుతూ..మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల వస్తుందని, తీవ్రమైన చలిజ్వరం, ఒళ్లు నొప్పులు దీని ప్రధాన లక్షణాలని ఆమె వివరించారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ఆశా కార్యకర్తలను గానీ, ఆరోగ్య కార్యకర్తలను గానీ సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మలేరియా రక్త పరీక్షలు, దానికి సంబంధించిన మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని డాక్టర్ తెలిపారు. జ్వరాన్ని అశ్రద్ధ చేస్తే అది 'సెరెబ్రల్ మలేరియా'గా మారి ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సకాలంలో మందులు వాడితే మలేరియాను పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం ఖచ్చితంగా 'డ్రై డే' పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి, తద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చునని అన్నారు. పడుకునేటప్పుడు తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. కిటికీలు, తలుపులకు దోమలు రాకుండా జాలీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైన వారు మస్కిటో కాయిల్స్ వినియోగించాలన్నారు. అవగాహన కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు సుమన్, వందన, గీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్లు శ్యామల, సరళ, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, ఫార్మసిస్ట్ రసియా, డిపిఓ ప్రవీణ్, స్టాఫ్ నర్స్ కృపావరం, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, లలిత, స్వరూప రాణి మరియు వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మౌనిక

## ఎన్యూమరేటర్లకు శిక్షణ పూర్తి

**తహసీల్దార్ రవి కుమార్**

మల్హర్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచెర్లలో జనాభా గణన విధులకు సంబంధించి ఎన్యూమరేటర్ల రెండో బ్యాచ్ శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ ముగింపు సమావేశంలో తహసీల్దార్ కె. రవి కుమార్ పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండో బ్యాచ్‌లో భాగంగా మొత్తం 23 మంది గణకులు (ఎన్యూమరేటర్లు), నలుగురు పర్యవేక్షకులు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. శిక్షణ పొందిన సిబ్బందికి విధులకు సంబంధించిన నియామక ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు మరియు గణన సామగ్రిని ఈ సందర్భంగా పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో జనాభా గణన చేసే సమయంలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా, అత్యంత పారదర్శకంగా వివరాలను సేకరించాలని తహసీల్దార్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఇంటి సమాచారాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుకర్ హయాంలోనే మండలాభివృద్ధి

**కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అందుగుతండ, నాచారం రోడ్లను పూర్తి చేయాలి**

**మండల బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**

మల్హర్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తండ్ల గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల రూపురేఖలు మారింది కేవలం బీఆర్ఎస్ హయాంలోనేనని, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కృషితోనే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిచిందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కిష్టరావుపల్లి భూపాలపల్లి అటవీ అనుమతులను పుట్ట మధు జెడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడే సాధించారని గుర్తుచేశారు. ఖమ్మంపల్లి, ఆరేవాగు, శాతరాజుపల్లి బ్రిడ్జిలు మాజీ ఎమ్మెల్యే మధూకర్ ప్రత్యేక చొరవకు నిదర్శనాలని కొనియాడారు. ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు అటవీ అనుమతులు సాధించడంలో విఫలమయ్యారని, కేవలం బీఆర్ఎస్ చేసిన ఆందోళనల వల్లే పనులు ముందుకు సాగుతున్నాయని విమర్శించారు. అభివృద్ధిపై చర్చకు రావాలని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. మంత్రి శ్రీధర్ బాబు కు మండల అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే అందుగుతండ బిటి రోడ్డు నిర్మాణంతో పాటు, శాత్రాజ్ పల్లినాచారం రోడ్డుకు అటవీ అనుమతులు సాధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నారా రమేష్, మాజీ సర్పంచ్ విజయ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మందపల్లి శ్రీధర్, జక్కుల లక్ష్మయ్య, కందుగుల రఘుపతి, వీరారెడ్డి, తోట బాపు, చంద్రయ్య, బుచ్చిరెడ్డి, కిషన్ రావు, నారా సమ్మయ్య, నారా రవికుమార్, సురేష్, దేవేందర్, మహేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## బౌతు లక్ష్మీని పరామర్శించిన నేతకాని సేవ ఫౌండేషన్ ప్రతినిధులు

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త


పరామర్శిస్తున్న ఫౌండేషన్ నాయకులు

కాటారం మండలంలోని పరికిపల్లె గ్రామానికి చెందిన బౌతు లక్ష్మీ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆమె ప్రస్తుతం భూపాలపల్లిలోని యోధ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాటారం నేతకాని సేవ ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కుమ్మరి అశోక్, ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్ ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను ఆరా తీశారు. పేద కుటుంబానికి చెందిన లక్ష్మీ వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతుగా కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు బీరెల్లి మహేష్, గోగుల రాజేష్, గజ్జల రాజేందర్, గోమాస మధు పాల్గొన్నారు. కష్టకాలంలో పేద కుటుంబాలను ఆదుకోవడమే తమ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని, సమాజంలోని దాతలు కూడా ఇలాంటి వారికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. లక్ష్మీ త్వరగా కోలుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ..

గణపురం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు గోశాల గోమాతలకు మండలంలోని పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఉడుత తిరుపతి- సంధ్య దంపతులు సంధ్య తండ్రి నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య 9 సంవత్సరాల వర్ధంతి సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా గోశాలకు దాన బస్తాలు అందజేయడం. ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన తిరుపతి, కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

**-జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య**

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త


ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అథ్లెటిక్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..విద్యార్థులు ఈ వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. క్రీడలు ఆడటంతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. నిత్యజీవితంలో ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు. అలాగే ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతను పెంచడమే కాకుండా, క్రీడా స్ఫూర్తితో జట్టుగా పనిచేసే తత్వాన్ని కూడా అలవర్చుతాయని ఆయన తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాటారం ఉపసర్పంచ్ కొండగొర్ల బాణయ్య, ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెస్ ఉపాధ్యక్షులు గంట దేవదాస్, కుమ్మరి రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బీరెల్లి మహేష్, గజ్జల కిషోర్, మారపాక రాజేంద్రప్రసాద్, డాక్టర్ లింగమూర్తి, సమ్మిరెడ్డి, పూర్ణచందర్ రావు, ఉపాధ్యాయులు అశోక్, నాగరాజు, పిఈటీలు లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యాపారి బొమ్మ సమ్మిరెడ్డికి పరామర్శ

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఫెర్టిలైజర్ వ్యాపారి బొమ్మ సమ్మిరెడ్డిని శనివారం కాటారం డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి పరామర్శించారు. ఇటీవల సమ్మిరెడ్డి గుండెపోటుకు గురై కోలుకుంటున్న నేపథ్యంలో, సడవలి ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సడవలి మాట్లాడుతూ..సమ్మిరెడ్డి త్వరగా పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనారోగ్యం పట్ల ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సమ్మిరెడ్డికి సూచించారు. పరామర్శ కార్యక్రమంలో సడవలితో పాటు కాటారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మానేం రాజబాబు, కొండ రాజమల్లు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



నర్సంపేట లోని వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న అన్నం రాజు కోర్దు హమాలీ కార్మికులు 25 మంది ఏఐఎఫ్ టియు న్యూ కార్మిక సంఘంలో చేరిన సందర్భంలో కార్మిక వర్గ సమస్యలు, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడాలని, మోడీ ఫాసిస్టు విధానాలు విడనాడాలని మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నం రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మొడెం మల్లేశం మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకుని కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ బోలి జాతి కంపెనీల యజమానులకు అనుగుణంగా లేబర్ కోడులను తీసుకువచ్చి దేశవ్యాప్తంగా అమలుకు పూనుకోవడం జరుగుతుంది. ఇది కార్మిక వర్గానికి తీరని నష్టం కార్మిక వర్గం ఎన్నో సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాచివేయటం కార్పొరేట్ శక్తులకు దేశ కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం కోరుకుంటుంది. అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతం అయిందని, దీనితో ఆర్థిక అసమానతలు పెరిగి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ బడ్జెట్ లో సంక్షేమ కార్యక్ర మాలకు కేటాయింపులు కోత విధించారని దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం వేష, భాష, ఆహారపు అలవాట్లపై ఆంక్షలు విధిస్తుందని, ప్రజాస్వామిక హక్కులను నిరాకరిస్తుందని అన్నారు. సోషల్ మీడియాలో కూడా తమ అభిప్రాయాలను వినిపించితే దాడికి పూనుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని, ఇలాంటి విషపూరితమైన వాతావరణానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

## దోమల వ్యాప్తితోనే మలేరియా విజృంభన



నెక్కొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందడం మూలంగానే మలేరియా వ్యాధి విజృంభిస్తుందని వైద్యాధికారులు డాక్టర్ అర్చన డాక్టర్ అఖిల్‌లు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు, ప్లే కార్డులు చేబుని ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ లార్వాదశలోనే దోమలను గుర్తించి నిర్మూలించాలన్నారు. ముఖ్యంగా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. తమ వంతు బాధ్యతగా ప్రజలకు అవగాహన పెంపకొని మలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమాదేవి రెడ్డి, పద్మ, ప్రభ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో భగవద్గీత పారాయణంలో శిక్షణ



ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

ఈశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటీవారి ఆధ్వర్యంలో శనివారం వేసవి సెలవుల్లో భాగంగా భగవద్గీత పారాయణంలో శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవినాయక్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా 41రోజుల శిక్షణ కార్యక్రమం అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పోటీలు మొదటి అధ్యాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఆంజనేయస్వామి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో వేసవి సెలవులలో భాగంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఓంకారేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, ఆలయ అర్చకులు బింగి రమేష్ ఆచార్యులు తెలియజేశారు. అలాగే శిక్షణలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## రమేష్ సంతాప సభ

తల్లాడ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

తల్లాడలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన శనివారం సిపిఐ మండల కార్యదర్శి ఒర్సు రమేష్ సంతాప సభ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ రమేష్ ధన్య జీవి అని, ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి ఒర్సు అని, ఆయన ఆశయాల ను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ు యర్రా బాబు, జాగర్లమూడి రంజిత్ కుమార్, తాటి వెంకటేశ్వర్లు, రావి శివరామకృష్ణ, పోటు కళావతి, నిమ్మటూరి రామకృష్ణ, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నల్లమోతు నరసింహారావు ధారావత్ శ్రీను, నాగమణి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, తమ్మారపు వెంకటేశ్వర్లు, మంకెన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసిన దయానంద్

తల్లాడ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా సత్తుపల్లి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా 2025 సంవత్సరం గుర్రం శ్రీనివాసరావు దంపతు లకు గుర్తింపు లభించిందని గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజా చౌదరి, కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, మర్సకట్ల బాబూరావు, ఏరువ గోపాలరావు, బుష్, షేక్ జమాల్, పాల్గొన్నారు.

## పసర పెట్రోల్ బంకు వద్ద రోడ్డు ప్రమాదం

గోవిందరావుపేట ప్రభాతవా

మండలంలోని పసర 163 వ జాతీయ రహదారి పరిధిలో ఉన్న పెట్రోల్





బంక్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం సాయంత్రం సమయంలో స్థానికుల వివరాల ప్రకారం ఏటూరునాగారం నుండి ములుగు వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ కుటుంబం ముందు వెళ్తున్న ట్రాక్టర్ను తప్పించబోయి కిందపడింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. అక్కడ ఉన్న స్థానికులు108 కి చరవాని ద్వారా సమాచారం ఇవ్వడంతో,వెంటనే అంబులెన్స్ ద్వారా ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ ఈ.ఎం.టి. జి. వెంకటేశ్వర్లు, పైలెట్ నాతి రాజేష్ గౌడ్ తరలించారు.

## కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు పట్టవా..!

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :



రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విద్యుత్, అంగన్వాడి, మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలతో పాటు ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను కూడా అధికారంలోకి వచ్చిన తరువాత నెరవేర్చలేదని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించారు. ఆర్‌టిసి కార్మికులు సమ్మె , బలిదానాలు చేసుకుంటే గాని వారిసమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. విద్యుత్ కార్మికులైన ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామనే హామీని, అంగన్వాడీ టీచర్లకి 18వేల రూపాయల వేతనం చెల్లిస్తామనే హామీని, ఆటో కార్మికులకి సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థికసహాయం, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామనే హామీని, మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరణ చేస్తామనే హామీలను ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. ఈ రంగాలలో కార్మికులుగా పేద క్రింది వర్గాలే పనిచేస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేయు డిగ్రీ పరీక్షలు రీషెడ్యూల్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని దూరవిద్యకేంద్రం బిఎల్ఐఎస్‌సి ఇయర్ వైజ్ పరీక్షలను రీషెడ్యూల్ చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల శనివారం తెలిపారు. మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని ఆయన పేర్కొన్నారు.

## పనుల పురోగతిని పరిశీలించిన డీఈ



చెన్నారావుపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రం రైతు వేదికలో చెన్నారావుపేట సెక్షన్ పరిధిలో డీఏ-జేయూజీఏ(ధర్తి ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్) స్కీమ్‌లో పనులపై సర్పంచ్‌లతో డీఈ హర్జినాయక్ సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జరిగినటువంటి పనులపై వాటి పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ డీ. జానకిరామ్‌రెడ్డి, నెక్కొండ ఏడీఈ వీ.శ్రీధర్, ఏఈ వి.సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన సర్పంచ్

నెక్కొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



పట్టణంలోని సూర్య థియేటర్ వెనుక ఉన్న బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 63 కెవిఎస్, డి టి ఆర్, ట్రాన్స్ ఫార్మర్‌ను నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం నెక్కొండ బీసీ కాలనీవాసులకు అప్పలరావుపేట ఫీడర్ నుండి నెక్కొండ ఫీడర్ కు విద్యుత్ సరఫరాను మార్చి 24 గంటల కరెంటు అందించాలనే కాలనీవాసుల చిరకాల కోరిక తీర్చడం జరిగిందని అన్నారు. దీనికి సహకరించిన గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, విద్యుత్ శాఖ అధికారులు ఎస్సీ ,డి ఈ,ఏడీఈ, ఏ ఈ, ఇతర ఇబ్బందికి నెక్కొండ పాలకవర్గం తరఫున సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఏడిఈ వి. శ్రీధర్, ఏఇ చిరంజీవిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్‌లో నిబంధనలు తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర తన కార్యాలయంలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, జీఓ 252 ప్రకారం నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. అక్రిడిటేషన్ ప్రక్రియ పార దర్శకంగా, సజావుగా సాగేందుకు పరస్పర చర్చలతో ముందుకు సాగాలని సూచించారు. నకిలీ ధ్రువపత్రాలతో అక్రిడిటేషన్ కోసం ప్రయత్నించిన



వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిపిఆర్ఓ ఎం.డి. రఫిక్‌తో పాటు కమిటీ సభ్యులు ఎం.డి. షఫీ అహ్మద్, గడ్డం దేవేందర్, బి. పృధ్వీరాజ్, బండారి లక్ష్మణ్, ఎం.డి. అబ్దుల్ గఫార్, చుంచు రవి, కే. రాజేష్, వడ్లకొండ వీరయ్య, బి. అశోక్ పాల్గొన్నారు.

# సోమిడిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం

ఏప్రిల్25(ప్రభాతవార్త) కాజిపేట్



కాజిపేట సోమిడి 62వ డివిజన్‌లోని సాయి రామ్ వెంచర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన 62వ డివిజన్,కార్పొరేటర్,జక్కుల.రవీందర్ యాదవ్,ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధర వద్ద విక్రయించుకోవచ్చు. ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘాలు, ఐకేపీ ఆధ్వర్యంలో.ధాన్యం నాణ్యత, తేమ శాతం, తరుగు లేకుండా అధికారులు పరిశీలన చేస్తారు. రైతులు గ్రామంలోని కొనుగోలు కేంద్రాలను సంప్రదించి, ధాన్యం విక్రయించు కోవాలని సూచించడమైనది.ధాన్యం కొనుగోలు చేసే రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమాలు నిర్వహించిన కాజీపేట మండల్ అగ్రికల్చర్ అధికారులు, పిఎసి,డైరెక్టర్లు, మెరుగు.రాజయ్య, కాయిత.రాజ్‌కుమార్, యాదవ్,లింగం.నరేందర్ రెడ్డి, దోమ.గాల్ రెడ్డి, బోయిని.బిక్షపతి, బుర్ర.బాబురావు, భోల్లికుంట ఉపేందర్, భోల్లికుంట. వెంకటేష్, భోల్లికుంట శ్రీనివాస్, మిరియాల.కట్టయ్య, సకినాల, పరుశురాములు, మంతుర్తి.కుమార్,పాలడుగుల అనిల్, పాశం రాజి రెడ్డి,జక్కుల మల్లేష్, మంతుర్తి బొంద్యాలు, కాయిత రాజు,మంతుర్తి మహేందర్, బోయిని రాజకుమార్ పెద్ద, సకినాల మల్లయ్య, కాయిత పరుశ రాములు, లింగ రెడ్డి,బుల్లి కొండ.యాదగిరి, దోమ రాజేందర్ రెడ్డి, మీరాల.కుమార్,సకినాల వెంకటయ్య, సకినాల.రాంబాబు, బొడ్డు.రామ్, రమేష్, నాన్నబోయిన.రవి,వ్యవసాయ శాఖ అధికారులు, మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కాజీపేట మండల్ అగ్రికల్చర్ అధికారి,సంతోష్, సునీల్ కుమార్, భరత్, సి.ఓ,జ్ఞానేశ్వర్ రెడ్డి, ఇన్చార్జి రమణ,హమాలీలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎండీ ని కలిసిన ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

ఏప్రిల్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

టీజీ ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు, 2021 పే స్కేల్ ప్రకటించినందుకు గాను శుక్రవారం సెక్రటేరియట్లో జరిగిన చర్చల్లో సమ్మెలో పాల్గొన్నటువంటి జాయింట్ యాక్షన్ కమిటీ కి సంపూర్ణ మద్దతు ప్రకటించిన సందర్భంగా ఆ చర్చల్లో పాల్గొని ఆ చర్చల ఫలితంగా ఆర్టీసీ ఉద్యోగులకు కలిగిన ప్రయోజ నాలకు కృతజ్ఞతగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని, సాంఘిక శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ ని, కార్మిక శాఖ మాత్యులు గడ్డం వివేక్ వెంకట స్వామిని, ఆర్టీసీ వి సీ అండ్ ఎండి వి నాగిరెడ్డి ని ఉప ముఖ్య మంత్రి కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంటం కృష్ణ , వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు, అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్, కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, రాష్ట్ర నాయకులు బుద్ధ విశాల్, హరీష్ ,రవి కిరణ్, తదితరులు కలిసి కృతజ్ఞతలు తెలియ



జేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంటం కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ, 2021 స్కేల్ ప్రకటించి ఇంకా ఆర్టీసీ గురించి వివిధ అంశాలు పరిష్క రించినందుకు గాను ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి మరియు ఆర్టీసీ మేనేజ్మెంట్కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం లో జాక్ లో భాగస్వామిగా ఉండి తనదైన పాత్ర పోషించడంలో వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య పాత్ర పోషించింద ని అన్నారు.

# మూడేళ్ల నిరీక్షణకు తెర, నల్ల తిప్పితే నీళ్ల

## పసర సర్పంచ్ భూక్య సుమలత



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గత మూడు సంవత్సరాలుగా నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న సుమారుగా 20 కుటుంబాలకుడబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి నీటిని సరఫరా చేయడంలో సక్సెస్ అయిన సర్పంచ్ భూక్య సుమలత గత



కొంతకాలంగా డబుల్ బెడ్ రూంలో నీళ్ల రాకపోవడం డబుల్ బెడ్ రూమ్ లోకి వెళ్లే నల్లాలు మధ్యలో బ్లాక్ అయిపోవడం వల్ల వారికి నీటి ఎద్దడి ఏర్పడేది. నాలుగో వార్డ్ సభ్యురాలు లక్ష్మీ ఉప సర్పంచ్ సంజన ప్రదేశాన్ని సందర్శించి ఎక్కడైతే ప్రాబ్లం ఎదురు ఉంటున్నారో ఆ ప్రాబ్లం ని జెసిబి నీ తెప్పించి డ్యామేజ్ అయిన ప్రదేశాన్ని కనుక్కొని ఆ స్థలంలో కొత్త పైపులను నిర్మించి నీళ్ల పోయే విధంగా చేయడం జరిగింది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీరు రావడం సంతోషదాయకమని సర్పంచ్ కిగ్రామపంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# ములుగు వార్త

# జన గణనకు సమగ్ర ఏర్పాట్లు

## స్వీయ గణనతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు, విద్యావంతు లందరూ జనాభా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర కోరారు. జనగణన కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వ హించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మొదటి దశగా గృహ లెక్కింపు, గృహ వసతి గణన మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీనికి ముందుగా ప్రజల సౌకర్యార్థం స్వీయ లెక్కింపు సదుపాయం ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. https://se.census.gov.in ఈ పోర్టల్‌లోకి వెళ్లి మీ గృహం, కుటుంబ వివరాలను నమోదు చేసుకోని,నమోదు పూర్తయ్యాక వచ్చే ఎక్నాలజీమెంట్ గుర్తింపు సంఖ్యను భద్రంగా ఉంచి, తర్వాత గణనాధికారికి చూపాలన్నారు.ప్రజలు మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా తమ కుటుంబ వివరాలను సులభంగా నమోదు చేసుకోవచ్చని, నమోదు అనంతరం లభించే గుర్తింపు సంఖ్యను గణనాధికారికి చూపించాలని సూచించారు.ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు తదితర వర్గాలందరూ స్వీయ లెక్కింపులో చురుకుగా పాల్గొని జనగణన 2027ను విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# డిజిటల్ విధానంతో ఇంటి నుంచే బిల్లులు చెల్లించండి.

## ఎస్ఈ బి.బిక్షపతి డిజిటల్ విధానంతో సౌలభ్యం – సమయం ఆదా అని ఎస్ఈ సూచన.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 25:** ఎండల తీవ్రత దృష్ట్యా విద్యుత్ బిల్లులను ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని వినియోగదారులకు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సాంకేతిక అభివృద్ధితో వినియోగ దారులు డిజిటల్ విధానాల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ యాప్‌తో పాటు వివిధ చెల్లింపు వేదికల ద్వారా సులభంగా బిల్లులు చెల్లించవచ్చని పేర్కొన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 6,793 మంది, 2025-26లో 7,807 మంది వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. ఎండల కారణంగా కార్యాలయాలకు రావడం తగ్గించి, ఇంటి నుంచే సురక్షితంగా బిల్లులు చెల్లించాలని సూచించారు. ఈ విధానంతో సమయం ఆదా, తక్షణ నిర్ధారణ, పారదర్శకత వంటి ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు.మొబైల్ ఫోన్‌లో ప్లే స్టోర్ ద్వారా విద్యుత్ శాఖ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, వినియోగదారుడి సంఖ్య నమోదు ద్వారా ప్రతి నెల బిల్లులు సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు శాఖ కృషి కొనసాగుతుందని ఎస్ఈ బి. బిక్షపతి పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**హసన్ పర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త.** హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పండించిన పంటలను కల్లాల వద్దనే కొంటూ రైతుల కష్టాలను తీర్చుతోందని అన్నాడు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం గా ప్రజలు పేర్కొంటున్నారని సునీల్ గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో మడిపల్లి విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అయ్యల రాం రెడ్డి, ఎర్ర ప్రకాష్, భాషబోయిన కుమార్, తిరుపతి యాదవ్, నేదునూరి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీతకు కాటమయ్య రక్ష.... సేఫ్టీ కిట్లతో భరోసా

**పసరలో కల్లుగీత కార్మికులకు అవగాహన**
**జిల్లా వ్యాప్తంగా మూడువందల కిట్లు పంపిణీ**
**ప్రభుత్వం ఇచ్చిన కాటమయ్య రక్షణ**
**ప్రతి కల్లుగీత కార్మికుడు ఉపయోగించుకోవాలి**
**సేఫ్టీమోకుల ట్రైనింగ్ జిల్లా కోఆర్డినేటర్.**
**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**గోవిందరావు పేట ప్రభాతవార్త.** పసర రాంపూర్ కల్లుగీత తాటి వనంలో, గీత కార్మికులకు అవగాహన కల్పిస్తున్నామని,ములుగు జిల్లా వ్యాప్తంగా కల్లుగీత వృత్తి చేస్తున్న 300 మంది గీత కార్మికులకు ఇప్పటివరకు, కాటమయ్య రక్షణ కిట్లు సేఫ్టీమోకులు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, మరొక 100 పంపిణీకి చేయడం సిద్ధంగా ఉన్నాయని సేఫ్టీ మోకుల ట్రైనర్ జిల్లా కోఆర్డినేటర్ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం నాడు పసర రాంపూర్ గ్రామ సొసైటీ తాటి వనంలో కల్లు గీత కార్మికులకు సేఫ్టీమోకుల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం కల్లు గీత కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వడం జరిగిందన్నారు. వాటి ఖరీదు 12 వేల రూపాయలు ప్రభుత్వమే భరించి కల్లుగీత కార్మికులకుబీసీ కార్పొరేషన్ ద్వారా ఫ్రీగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికీ జిల్లాకు 300 కాటమయ్య రక్షణ కిట్లు ఇచ్చినారు. వృత్తిలో భాగంగా ప్రతి గీత కార్మికులు వాడడం మంచిదని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రమాదం జరిగాక ఇబ్బంది పడే బదులు ప్రమాదం జరగకుండా ప్రభుత్వం ఇచ్చిన కాటమయ్య రక్షణ కిట్లను ఉపయోగించుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కల్లు గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.. ఇదేవిధంగా ఏజెన్సీ పేరుతో రద్దయిన గీత కార్మికులను కూడా గుర్తించి ప్రభుత్వం వారికి కాటమయ్య రక్షణ కిట్లు ( సేఫ్టీమోకులు)ఇవ్వాలని అన్నారు. కార్యక్రమం లో పసరా రాంపూర్ సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్, జక్కు మొగిలి గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,పూజారి నర్సయ్య గౌడ్, జక్కు రవి గౌడ్, మేరుగు సుధాకర్ గౌడ్, చిదురాల దుర్గ ప్రసాద్ గౌడ్, దొనికల మల్లికార్జున్ గౌడ్, లతో పాటు 20 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలే, దోపిడీ కేంద్రాలయ్యాయి

**తరుగు పేరుతో 40 కేజీల బస్తా కి 8 కేజీల కటింగే**
**28నఅఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో**
**మంత్రి చొరవ తీసుకొని తరుగును నియంత్రించాలి**
**మండల అఖిలపక్ష రైతు కమిటీ**



**గోవిందరావు పేట ప్రభాతవార్త.** మండలంలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల దోపిడీ కేంద్రాలుగా మారాయని, తరుగు పేరుతో 40 కేజీల బస్తా కి 8 కేజీల కటింగ్ చేస్తున్నారని,మండల అఖిలపక్షం రైతు కమిటీ సభ్యులు ఆరోపించారు. శనివారం మండలంలోని పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల అఖిలపక్ష రైతు కమిటీ నాయకుల సమావేశం జరిగింది. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కాంటా ముందే రైతులతో కటింగు తరుగు విషయంలో అంగీకార పత్రాన్ని తీసుకొని, ధాన్యం కాంటాలు వేస్తున్నారంటే నిర్వాహకులు మిల్లర్ల వద్ద ఎంతగా దిగజారారో అర్థమయిపోతుందని అన్నారు. కింటాకు 4 నుండి 8 కిలోల వరకు తరుగు పేరుతో కోత విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక మంత్రి జోక్యం చేసుకొని వెంటనే మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి తరుగు విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకొని రైతులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం తరుగు కటింగుల విషయమై ఈ నెల 28 మంగళవారం మండలంలోని పసర గ్రామంలో జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో ర్యాలీ నిర్వహిస్తున్నామని న్యాయం కోసం పోరాడుదామని,రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందుగానే తరుగుతో,మాకు సంబంధం లేదు అంటేనే ధాన్యం కాంటాలు వేస్తామని మిల్లర్ తో రైతులే మాట్లాడుకోవాలని, చెప్పడం రైతులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. ధాన్యం కాంటాలు 40 కిలోలు బస్తాకు బదులు బస్తా పెట్టి కాటా వేయాల్సి ఉండగా 41 కిలో పైనే వేస్తున్నారని, లోడు చేసిన బస్తాల కంటే అధిక బస్తాలు లోడు వేస్తున్నట్లు ట్రక్ సీట్ రాయడం వల్ల రైతులు నష్టపోతున్నామని, పలువురు రైతులు కమిటీ దృష్టికి తేవడం జరిగిందని ఇలాంటి వాటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, మండల అఖిలపక్ష కమిటీ అన్నారు. మండల అఖిలపక్ష కమిటీ సభ్యులుమాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, పొదిల్లా చిట్టిబాబు, ఏనుగు రవీందర్ రెడ్డి, తక్కళ్లపల్లి దేవేందర్రావు, గొల్లాల నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహా నాయక్, గుండు రామస్వామి, కొత్త సుధాకర్ రెడ్డి, చలవాయి ఉప సర్పంచ్, బురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుడూరు శ్రీనివాస్, లాకావత్ చందులాల్, సూడి సంజీవరెడ్డి, కడారి నాగరాజు, మెరుగు సత్యనారాయణ గౌడ్, బర్ల సంజీవరెడ్డి, ఈరెల్లి జాన్ రెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరావు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, యానాల ధర్మారెడ్డి, అజ్మీరా సురేష్, మారబోయిన సారయ్య, 18 గ్రామపంచాయతీలలో ఉన్న ఉన్న గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# దృష్ట్యా ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

**ఇంజనీర్ బి. బిక్షపతి.**



**మంగపేట ఏప్రిల్25, ప్రభాతవార్త.** వినియోగదారులకు సూపెరింటెండింగ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేసారు. రోజు రోజుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించడానికి ఆసక్తి చూపుతున్నారని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు: ప్రతి ఏటా 10 శాతం విద్యుత్ వినియోగదారులు తమ నెలవారీ బిల్లులను టీజీఎన్ పీడీసీఎల్ యాప్, టి. వ్యాలెట్, గూగుల్ పే, ఫోన్ పే పేటియం వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు. గణాంకాలను పరిశీలిస్తే 202425 ఆర్థిక సంవత్సరం లో 6793 మంది వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు చేయగా, 2025 26 ఆర్థిక సంవత్సరం లో 7807 మంది వినియోగదారులు డిజిటల్ విధానం ద్వారా చెల్లింపులు చేసారని తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున, వినియోగదారులు బిల్లుల చెల్లింపు కోసం బయటకు వచ్చి ఎండ దెబ్బకు గురికావద్దని ఎస్.ఈ విజ్ఞప్తి చేశారు. వేసవి తాపం దృష్ట్యా వినియోగదారులు విద్యుత్ కార్యాలయాల వద్ద ఉన్న కౌంటర్లకు రావాల్సిన అవసరం లేదు. మీ ఇంట్లోనే ఉండి, సురక్షితంగా ఆన్ లైన్ పద్ధతుల ద్వారా బిల్లులు చెల్లించి ఎండల నుంచి రక్షణ పొందండి" అని ఆయన సూచించారు. ఆన్ లైన్ చెల్లింపుల ప్రయోజనాలు సౌలభ్యం కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా చెల్లింపు చేయవచ్చు. సమయ ఆదా కేవలం రెండు నిమిషాల్లో ఆలస్యం లేకుండా చెల్లించవచ్చు. తక్షణ ధృవీకరణ: లావాదేవీ తక్షణమే నమోదవుతుంది. సమాచారం ప్రతి నెల విద్యుత్ బిల్లుల వివరాలు నేరుగా వినియోగదారుని మొబైల్‌కు అందుతాయి. పారదర్శకత: అకౌంటింగ్ వ్యవస్థ పారదర్శకంగా సురక్షితంగా ఉంటుంది. చెల్లింపు విధానం: విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లోటీ జీ ఎన్పిడీసీఎల్ అని టైప్ చేసి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. అందులో విద్యుత్ బిల్లుపై ఉన్న యుఎస్సి నంబర్ నమోదు చేసుకొని ప్రతి నెల బిల్లులను సులభంగా చెల్లించవచ్చు. ఇలా చేయడం వల్ల ప్రతి నెల చెల్లించవలసిన మొత్తంపై ముందస్తు సమాచారం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా, సేవలను సులభతరం చేయడం మరియు ఆధునీకరించడం దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ వివరించారు.

# ఏటూర్‌నాగారం వార్త

## రామప్పను దర్శించుకున్న దూరదర్శన్ డైరెక్టర్ జనరల్

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవక్షేత్రం రామప్ప రామలింగేశ్వరస్వామి దేవాలయం ను శనివారం దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ ఇంజనీర్ (దీదీబిని, ఢిల్లీ) అభిషేక్ అగర్వాల్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ మండపంలో వారిని దేవాలయం కార్యనిర్వాహణాధికారి ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట హైదరాబాద్ దూరదర్శన్ డైరెక్టర్ వెంకటరమణ, వి. రమణ, దేవదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీసులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిపల్లె లో ఉచిత మొబైల్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం మొబైల్ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ లో ఎం ఎల్ హెచ్ పి అనిత ప్రారంభించి మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ముఖ్యంగా డయాబెటిక్, హైపర్ టెన్షన్,జ్వరం, దగ్గు, ఇతర వ్యాధులు కలిగిన ప్రతిఒక్కరు చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ చేయించుకోవాలని కోరారు. ప్రస్తుతం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యొక్క ఆదేశాల మేరకు జిల్లాలోని హై రిస్క్ ఉన్న గ్రామాలలో ఈ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ భాషబోయిన పోషాలు యాదవ్ మట్లాడుతూ ఈ క్యాంప్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని క్షయ రహిత గ్రామంగా ఉండటం కోసం తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి పులి నర్సయ్య, వినిశి టీబీ ల్యాబ్ సూపర్వైజర్ చంద్రమౌళి, టీబీ అలెర్ట్ ఇండియా ప్రతినిధులు జిల్లా కోఆర్డినేటర్ టీ. రాజు, ఎక్స్ రే టెక్నీషియన్ సంతోష్ , ఏఎన్ఎం లక్ష్మి , సుశీల, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్ లు లలిత, రాణి, సంధ్య పాల్గొన్నారు.

## నేటి నుండి స్వీయ గణన కార్యక్రమం

**చిట్యాల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

స్వీయ గణన కార్యక్రమం నేటి నుండి మే 10వ తరగతి వరకు చేసు కోవచ్చని ఎంపీడీవో జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ లు తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని తమ యొక్క స్వీయ జనాభా లెక్కల కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

# కమలాపూర్‌లో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల సందడి

### మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు: గీత పారిశ్రామిక సహకార సంఘం

**కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్: గ్రామ దేవతల ఆరాధనకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కమలాపూర్‌లో వైభవంగా నిర్వహించేందుకు గీత పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాట్లు చేస్తోంది. శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా మూడు రోజుల పాటు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుంది. ఈ మేరకు ఉత్సవాల కార్యక్రమాలను గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మేడిపెల్లి రాంబాబు గౌడ్, సంఘం సభ్యులు శుక్రవారం వివరించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, తేది 2642026 ఆదివారం ఉదయం 7:00 గంటలకు పోచమ్మ తల్లికి బోనాల సమర్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆడపడుచులు కొత్త కుండలో పసుపు, కుంకుమలతో అలంకరించి, వేపాకులు పెట్టి, అన్నం వండి బోనం ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పిస్తారు. అనంతరం 2742026 సోమవారం ఉదయం 8:00 గంటలకు సంప్రదాయబద్ధంగా ఖిజోగు అరుటఖి కార్యక్రమం నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా వస్తున్న ఈ ఆచారంలో జోగు అరుపులతో, డప్పు వాయిద్యాలతో అమ్మవారిని ఆహ్వానిస్తారు. ఇది చూపరులను భక్తి పారవశ్యంలో ముంచ ెత్తుతుంది. ప్రధాన ఘట్టంగా 284 2026 మంగళవారం సాయంత్రం 6:00 గంటలకు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుంది. గ్రామ పురవీధుల గుండా అమ్మవారి బోనాల ఊరేగింపు సాగుతుంది. మహిళలు బోనాలతో, పోతు రాజుల విన్యాసాలతో, శివస త్తుల పూనకాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ బోనాల ఉత్సవాలకు గ్రామ ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని, పండుగను విజయవంతం చేయాలని అధ్యక్షుడు రాంబాబు గౌడ్, సంఘం సభ్యులు కోరారు. ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారని తెలిపారు.






## కమలాపూర్‌లో బెల్ట్ షాపులకు చెక్

**కమలాపూర్: ప్రభాత వార్త.**

కమలాపూర్: మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ పంచాయతీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించారు. గ్రామంలోని తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు సహా పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన పాలకవర్గం పలు అభివృద్ధి పనులకు కూడా ఆమోదముద్ర వేసింది

**అధికారులు చర్యలు తీసుకోవాలి**

గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో పాటు యువత భవిష్యత్తు నాశనం అవుతుండటాన్ని ఇక సహించేది లేదని సర్పంచ్ స్పష్టం చేశారు. అబ్కారీ శాఖ అధికారులు వెంటనే స్పందించి కమలాపూర్ పాలక మండలి తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్ట్ షాపుల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమమే తమకు ముఖ్యమని, లైసెన్స్ ఉన్న వైన్ షాపుల్లోనే నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మహిళా సంఘాలు, స్థానికులు స్వాగతిస్తున్నారు.

## చౌళ్లపల్లి గ్రామంలో వానకాల సాగు సమయంపై అవగాహన

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 25**

ఆత్మకూరు మండలంలోని చెవుల చౌళ్లపల్లి గ్రామంలో వానకాల సాగు సమయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వరంగల్ మరియు కాంతియ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. దత్తత గ్రామం కార్యక్రమంలో భాగంగా చెవుల చౌళ్లపల్లి గ్రామాన్ని మూడేళ్ల పాటు దత్తత తీసుకుని, వివిధ వ్యవసాయ అంశాలపై శిక్షణ కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ముఖ్యంగా పంటలలో చీడపీడల యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్త డా. ఏ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకుని జీలుగ, జనుము, దసరా వంటి పచ్చి ఎరువు పంటలను వేసి, పూత దశలో నేలలో కలిపి భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు. రాబోయే వానకాలంలో పంట మార్పిడి విధానాన్ని పాటించడం, సరైన రకాల ఎంపిక, చీడపీడల సమగ్ర యాజమాన్యం చేపట్టడం అవసరమని తెలిపారు. భూసార పరీక్షల



ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని, మట్టి నమూనాలు సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే విత్తన శుద్ధి చేయడం ద్వారా ప్రారంభ దశలో వచ్చే చీడపీడలను సమర్ధవంతంగా అరికట్టవచ్చని వివరించారు. డా. బి. వెంకట్ రాజ్ మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలలో ఎరువుల యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు. దత్తత గ్రామ కార్యక్రమంలో భాగంగా రైతులకు వేప నూనె, ట్రైకోడెర్మా విరిడే, ప్సూడోమోనాస్ వంటి జీవ నియంత్రణ పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి సతీష్, రైతులు మరియు రావేప్ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**హసన్ పర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పండించిన పంటలను కల్లాల వద్దనే కొంటూ రైతుల కష్టాలను తీర్చుతోందని అన్నాడు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యం గా ప్రజలు పేర్కొంటున్నారని సునీల్ గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో మడిపల్లి విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అయ్యల రాం రెడ్డి, ఎర్ర ప్రకాష్, భాషబోయిన కుమార్, తిరుపతి యాదవ్, నేదునూరి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ జూనియర్ కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి

**హన్మకొండ డిఐఈఓ కు పి.డి.ఎస్.యు.వినతి**

**ఏప్రిల్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కాలేజీల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో హన్మకొండ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి (డిఐఈఓ) కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ హరిత కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహా రావు మాట్లాడుతూ ఇటీవల పదవ తరగతి పూర్తి చేసిన గ్రామీణ ప్రాంత విద్యార్థి తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని పదవ తరగతి ఫలితాలు వెలువడక ముందే ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్ల ను అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్యాశాఖ అధికారులు ,రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కాలేజీ పేరిట పర్మిషన్ తీసుకొని 4 నుంచి 10 కి పైగా అదనపు బ్రాంచ్ లు ఎలాంటి అనుమతులు లేకుండా నెలకొల్పుకుంటూ ప్రభుత్వాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను అడ్మిషన్ చేయించుకునే ముందు ఎలాంటి అదనపు ఫీజులు తీసుకోమని, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్వహిస్తూ అనేక అబద్దాలతో కూడిన మోసపూరిత మాయమాటలు చెప్పి తీరా అడ్మిషన్ చేయించుకున్న తర్వాత అడ్మిషన్ ఫీజు, ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్, పరీక్ష, ప్రాక్టికల్, వెల్కమ్ మరియు ఫేర్వెల్ పార్టీ, మెటీరియల్, ఐఐటి జేఈఈ మెయిన్స్, నీట్ కోచింగ్ అంటూ విద్యార్థులను ఫీజుల పేరిట పీల్చి పిప్పి చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

## హలో రజక అమ్మవారు పిలుస్తుంది

**రాహసన్ పర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త.**



తేది: 28.04.2026 న మంగళవారం రోజున సాయంత్రం 7.00 గంటలకు భద్రకాళి దేవస్థానమునకు పిలిస్తే కాదు తెలిస్తే పోదాం దైవకార్యక్రమమును విజయవంతం చేద్దాం. భద్రకాళి భద్రేశ్వరుల (చతురూ స్తు సేవ) కళ్యాణ బ్రహ్మోత్స వములు పురస్కరి ంచుకుని జిల్లాలో మొట్ట మొ దటి సారిగా రజక కులస్తుల చే అంగరంగవై భవంగా అమ్మ వారి కళ్యాణ బ్రహ్మోత్స వములు నిర్వ ిహించబడు తున్నాయని దేవస్థాన పాలకమండలి సభ్యులు తెలిపారు. ముఖ్యంగా మన రజక మిత్రులు భద్రకాళి దేవస్థానం ధర్మకర్తల మండలిలో ధర్మకర్తలుగా ఓరుగంటి పూర్ణచందర్, పాలడుగుల ఆంజనేయులు ఉండడం ప్రధాన ఆచార్యులు శేషు అయ్యగారి చొరవ ఫలితంగా మనకు ఈ అదృష్టం భాగ్యం కలగడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గౌరవ రజక ప్రజాప్రతినిధులను గౌరవించుకొని సత్కరించుకొనే కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు . ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా రజక సభ్యులు మిత్రమండలి నిర్వాహకులను అభినందిస్తున్నట్లు తెలిపారు. కావున రజక పెద్దలు సోదర సోదరిమనులందరు వారి వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో వచ్చి అమ్మ వారి కళ్యాణ బ్రహ్మోత్సవములను విజయవంతం చేసి అమ్మ వారి లడ్డు ప్రసాదములు, భోజన తాంబూలాలు స్వీకరించి, అమ్మ వారి ఆశీర్వాదం పొంది మన ఐక్యతను. భాధ్యతను నిర్వహించాలనిఉమ్మడి వరంగల్ జిల్లా రజక సంఘం ప్రతినిధులు తెలిపారు

# ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి ఏప్రిల్25 ప్రభాతవార్త

ప్రజల భాగస్వామ్యం తో మలేరియా నియంత్రణ సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎంజీఎం అకాడమిక్ హాల్ లో కలెక్టర్ మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన నినాదం "మలేరియాను అంతం చేసే దిశగా కృషి-ఇప్పుడు మనం చేయగలం,ఇప్పుడు మనం తప్పక చేయాలి"స్ఫూర్తి తో 2030 నాటికి మలేరియా రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలని కోరారు.ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది కీటక జనిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత మరియు పరిసర పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.మలేరియా విభాగం ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనశాలను, నివారణ కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాలో మలేరియా నివారణకు చేపడుతున్న చర్యలను వివరించారు.ఈ సంవత్సరం మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఒక్క కేసు మాత్రమే నమోదైందని తెలిపారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ మలేరియా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. జిల్లా మలేరియా అధికారి కె రజిని మలేరియా లక్షణాలు, నివారణ చర్యలపై ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, మలేరియా కార్యాలయ సిబ్బంది,హెల్త్ ఎడ్యుకేటర్లు, మున్సిపల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.








# వరంగల్ వార్త

## అన్నదానం ఆపై వసూళ్లు..!

వరంగల్ సిటి ఏప్రిల్25 ప్రభాతవార్త



అన్నదానం చేసి ఆపై హనుమాన్ మాలధారుల నుంచి డబ్బులు వసూలు చేయడం తో నగరం లో ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది.వరంగల్ నగరంలోని కాశిబుగ్గ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఓ పార్టీకి చెందిన నాయకుడు డబ్బులు వసూలు చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది..? హనుమాన్ మాలధారులకు ప్రతిరోజు అన్నప్రసాదం అందించే నెపంతో డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒక్కొక్కరి నుంచి రూ.300 చొప్పున డబ్బులతో పాటు నిత్యావసర సరకులు సైతం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం తో ప్రతి ఒక్కరు విస్మయం చెందుతున్నారు.మండిపడుతున్న భక్తులుఅన్నదానం అనేది ఆకలి తో ఉన్నవారికి ఆహారాన్ని దానం చేయడం.అలాంటి అన్నం దానం చేసి డబ్బులు వసూళ్లు చేయడం పై స్థానికులు, ఆంజనేయ స్వామి భక్తులు మండిపడుతున్నట్లు సమాచారం.ప్రతి రోజు అన్నదానం జరుగాలంటే తప్పకుండా డబ్బులు చెల్లించాలని,ఓ లీడర్ డిమాండ్ చేస్తున్న విడియో వైరల్ కావడం తో నగర ప్రజలు ఆశ్చర్యానికి లోనైనట్టు వినికిడి..?పైగా హనుమాన్ భక్తుల నుండి డబ్బులు,లేకుంటే ఫోన్ పే లు నుండి తీసుకుంటున్న దృశ్యాలు వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ కావడంతో కాశి బుగ్గ శ్రీసీతారామ ఆంజనేయ స్వామి దేవాలయం మారో సారి చర్చకు దారితీసింది.?

# ఆరేపల్లిలో ఏరువాక సాగుబడి

**శాస్త్రీయ సాగుతోనే**

**రైతుల..ఆర్థికాభివృద్ధి**

**నత్రజని,భాస్వరం,పొటాష్‌లను**

**సమతుల్యంగా వాడాలి**

**ఆత్మ పీడీ విజయ నిర్మల**

గీసుగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో 99 రోజుల ఖిప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా ..ఏరువాక సాగుబడి.. కార్యక్రమంనిర్వహించబడింది. ఈ సమావేశానికి గ్రామ సర్పంచి తుమ్మనపల్లి స్వప్న శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ నిర్మల హాజరయ్యారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పంట సాగులో నత్రజని, భాస్వరం, పొటాష్ సూక్ష్మ పోషకాలను సమతుల్యంగా వాడాలని రైతులకు దిశానిర్దేశం చేశారు. విచక్షణారహితంగా వాడుతున్న కాంప్లెక్స్ ఎరువుల వల్ల నేల పొరల్లో పేరుకుపోయిన భాస్వరాన్ని తిరిగి మొక్కలకు అందించడంలో (ఫాస్ఫేట్ సాల్యుబలైజింగ్ బ్యాక్టీరియా)వంటి జీవన ఎరువులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అలాగే, ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్రనాశనులను వాడటం వల్ల వేరు వ్యవస్థ చుట్టూ రక్షణ కవచం ఏర్పడి, ఎండు తెగులు వంటి వ్యాధుల నుండి పంటలను కాపాడుకోవచ్చని సూచించారు. కె.వి.కె శాస్త్రవేత్త ఖి సౌమ్యఖి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటల్లో అధిక రసాయనాల వాడకం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులను తగు మోతాదులో వాడుతూ జీలుగ, పెసర లాంటి పచ్చి రొట్ట ఎరువు నిచ్చే పప్పు జాతి పంటలను తొలకరికి ముందు విత్తుకొని భూమిలో కలియదున్నితే సేంద్రియ కర్బనం భూమిలో పెరిగి గుల్లబారి కోట్లాది సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయని వివరించారు.ఉద్యాన అధికారి తిరుపతి మాట్లాడుతూ ఈ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, సుస్థిర ఆదాయం కోసం రైతులు ఈ పంట వైపు మొగ్గు చూపాలని కోరారు. ఏ ఓ. హరిప్రసాద్ బాబు మాట్లాడుతూ ఎరువుల వాడకంలో రైతులు తప్పనిసరిగా 4:2:1 (గోల్డెన్ రూల్) నిష్పత్తిని పాటించాలని, అంటె 4 పాళ్ళు నత్రజని, 2 పాళ్ళు భాస్వరం, 1 పాలు పొటాష్ ఇచ్చేలా ఎరువులు వేయాలని స్పష్టం చేశారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఇలాంటి విజ్ఞానదాయక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు. అనంతరం నేషనల్ సీడ్ కార్పొరేషన్ వారి ఉచిత కూరగాయల విత్తన కిట్లను సర్పంచ్,ఆత్మ పీడీ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.స్మిత, హెచ్ ఈ ఓ వేణు కుమార్, తుమ్మనపల్లి శ్రీనివాస రావు, బి. నారాయణ రెడ్డి, రాజిరెడ్డి అత్యధికంగా రైతులు పాల్గొన్నారని గీసుకొండ మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## గీసుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "ప్రపంచ మలేరియా దినోత్సవం" ర్యాలీ

గీసుగొండ ఏప్రిల్ 25 ప్రభాతవార్త.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం ఈరోజు గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో "మలేరియా ర్యాలీ "నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, వైద్య సిబ్బందికి, ప్రజలకు తగు సూచనలు చేయడం జరిగింది. గత సంవత్సరం మన పరిధి గ్రామంలో కీటక జనిత వ్యాధులు నమోదైన దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి రక్త పరీక్షలు చేయాలని, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా కోరారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వెల్ ఆపరేషన్లు చేపట్టాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని,ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.అదేవిధంగా గ్రామంలో గతంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు నమోదైన దృష్ట్యా స్థానిక గ్రామ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచుకొనుటకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లు శౌర్య, శరణ్య, అరుణ్ కుమార్,సూపర్వైజర్లు కిరణ్ కుమార్, లక్ష్మీ ృ బాయ్, హెల్త్ అసిస్టెంట్ లు, స్వరూప, లక్ష్మణ్, రఘు ప్రసాద్, శ్రీనివాస్, కల్పన, స్టాఫ్ నర్స్ శిరీష, మంజుల,వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారని గీసుకొండ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు.




# వర్ధన్నపేటలో మున్సిపల్ కోర్టు భవన నిర్మాణ పనులకు జిల్లా జడ్జి ప్రారంభోత్సవం

వర్ధన్నపేట/ఏప్రిల్ 25 ప్రభాత వార్త



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన మున్సిఫ్ కోర్టు భవన నిర్మాణ పనులను వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి. నిర్మలగీతాంబ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌తో కలిసి భవనంలో జరుగుతున్న పనులను జిల్లా జడ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేసి, భవనాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, మండల తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమీషనర్ ఇసంపెల్లి జోనా , డి.ఇ ,ఏ.ఇ లు వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, తిరుపెల్లి వాణి, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**- నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠినచర్యలు**

**- డీఏఓ అంబికాసోని**

**తరిగొప్పుల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

రాబోయే వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా జిల్లా వ్యవసాయశాఖ యంత్రాంగం నిఘాపెంచింది. ఇందులో భాగంగానే జిల్లావ్యవసాయ అధికారిణి అంబికాసోనీ తరిగొప్పుల మండలంలోని పలుఎరువుల విక్రయకేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలుదుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, నిల్వలను ఆమెక్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డీలర్లకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు, నకిలీ విత్తనాలు, కల్తీ పురుగుమందులు లేదా ఎరువుల విక్రయాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించబోమని, అటువంటి వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, అనుమతి లేని గోడౌన్లలో లేదా ఇతర ప్రదేశాలలో స్టాక్ ఉంచకూడదని స్పష్టంచేశారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సుల రద్దుతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎరువులు లేదా విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు సంబంధంలేని ఇతర ఉత్పత్తులను (లింక్ ప్రొడక్ట్స్) అంటగట్టవద్దని, రైతులను ఎట్టి



పరిస్థితుల్లోనూ బలవంతం చేయకూడదని డీలర్లకు సూచించారు. రైతు సోదరులు అధిక దిగుబడుల ఆశతో విచక్షణారహితంగా రసాయన ఎరువులను వాడకూడదని, భూ సారాన్ని కాపాడుకుంటూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంటలను పండించేలా రైతులు తమ సాగువిధానాల్లో మార్పులు చేసుకోవాలని ఆమె కోరారు. ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి మనోహిత్ విక్రమరావు, ఎస్ఐ జి.శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా ధర్నాపోస్టర్ ఆవిష్కరణ

**జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

చదువు కొనలేం.. ఫీజులు కట్టలేం..అంటూ సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు విలపిస్తున్న తరుణంలో కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ వసూళ్లకు వ్యతిరేకంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం చేస్తుంది. ఈనెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వేదికగా నిర్వహించనున్న భారీధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం శనివారం జనగామలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కట్ల సదానందం మాట్లాడుతూ నేడు విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయమైందని విమర్శించారు. విద్యా



హక్కు చట్టం2009 కాగితాలకే పరిమితమైందని, ప్రైవేట్ స్కూళ్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్టవేయడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కార్పొరేట్ సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు తక్షణమే ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఉచిత విద్యాకోటాను రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని, విద్యలో అసమానతలు తొలగినప్పుడే బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్‌మల్లన్న పిలుపు మేరకు జరిగే ఈ ధర్నాకు జిల్లాలోని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని సదానందం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గడ్డంకృష్ణ, మైనార్టీ అధ్యక్షులు బబ్బులు, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు బోడా రమేష్, పార్టీ సీనియర్ నాయకులు అంజాద్ పాషా, జలీల్, పాషా తదితరులు పాల్గొన్నారు.




## రిజిస్ట్రేషన్ వివాదం తాజా మలుపు..

**- లోపాలను అంగీకరించిన అధికారులు**

**- చర్యలకు హామీ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో సంచలనంరేపిన రిజిస్ట్రేషన్ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో అధికారులు స్పందిస్తూ వ్యవహారంలో పర్యవేక్షణలోపాలు చోటుచేసుకున్నాయని పరోక్షంగా అంగీకరించారు. ఈ మేరకు విడుదలచేసిన తాజా ప్రకటనలో పలుఅంశాలను వెల్లడించారు.జిల్లా సబ్‌రిజిస్ట్రార్ వివరాల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ స్లాట్ బుకింగ్ విధానంలోనే కొనసాగుతుందని, కార్యాలయానికి స్థల పరిశీలన (స్పాట్ వెరిఫికేషన్) చేసే అధికారాలు లేవని మరోసారి స్పష్టంచేశారు. ఆధార్ కార్డు ద్వారా తమ గుర్తింపును నిర్ధారించుకొని, అవసరమైన స్టాంప్ డ్యూటీ చెల్లించి, సాక్షుల సమక్షంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుంటారని తెలిపారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంలో పూర్వపు డాక్యుమెంట్ రద్దు తదనంతర రిజిస్ట్రేషన్ ప్రక్రియపై తలెత్తిన వివాదాలు అధికారుల పర్యవేక్షణలో ఉన్న లోపాలను బయటపెట్టినట్లు భావిస్తున్నారు. హక్కుల పరిశీలన బాధ్యత తమదేనని అధికారులు పేర్కొన్నప్పటికీ, వ్యవస్థలో మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీఇచ్చారు. పత్రికల్లో ప్రచురితమైన కొన్ని అంశాలు వాస్తవాలకు ప్రజల్లో అపోహలు తొలగించేందుకు అధికారులు వివరణ ఇచ్చారు.

## రంగుల హరివిల్లులో వాసవీమాత..

**- కనువిందుచేసిన పెద్దికుసుమ రంగోళీ కళాఖండం**

**- నేడు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న వాసవి జయంతి**



**జనగామ టౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు జనగామలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. రంగోలి కళాకారిణి పెద్ది కుసుమ రూపొందించిన ప్రత్యేక రంగోళి భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి దివ్య స్వరూపాన్ని గోత్ర నామాలతో సమన్వయం చేస్తూ ఆమె రూపొందించిన రంగోళి అద్భుతంగా నిలిచింది. ఈ కళాకృతి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి విశేష ఆదరణ పొందుతోంది. ఇది నా అదృష్టం, జీవితంలో మర్చిపోలేని అనుభూతి" అని కుసుమ భావోద్వేగంగా తెలిపారు. కుసుమ ప్రతిభను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి వరూధిని అభినందించారు. ఈసందర్భంగా ఆమెను సత్కరించి గౌరవించారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం

**చిల్పూర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

చిల్పూర్‌లో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారివారకళ్యాణాన్ని అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి వివిధ పట్టణాలు, గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి కళ్యాణం అనంతరం చాగల్ వాస్తవ్యులైన బొడ్డుల సత్యనారాయణ రేణుక అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలిసభ్యులు వేముల వెంకటేశ్వర్లు, దారం రాజన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## లారీ రాకకోసం ఎదురుచూపులో రైతన్న

## "వార్త"కు స్పందన

**- కొనుగోలు కేంద్రానికి లారీ తరలింపు**

**బచ్చన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**


25 Apr 2026 - Page 10

లారీల రాకకోసం ఎదురుచూపులో రైతన్న..!

- లారీలు లేక నిలిచిన కాంటాలు..!

- మిల్లర్ల వద్ద నిలిచిపోయిన లారీలు

- సమయానికి లారీలు పంపించని కాంట్రాక్టర్లు

"లారీ రాకకోసం ఎదురుచూపులో రైతన్న" అనే శీర్షికన శనివారం "వార్త' పత్రికలో ప్రచురితమైన కథనంపట్ల స్పందించిన అధికారులు కొనుగోలు కేంద్రానికి లారీలను తరలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత సమస్యపై జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిఎం రవి ఇటుకాలపల్లి ఐకేపి సెంటర్‌లో లారీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. మిల్లర్ల వద్ద నిలిచిపోయిన లారీలను దశలవారీగా విడుదల చేసి కొనుగోలు కేంద్రాలకు మళ్లిస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఒకేసారి అధిక మొత్తంలో ధాన్యం రావడంవల్ల రవాణా సమస్య తలెత్తిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని అదనపు లారీలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కాంట్రాక్టర్లకు సమయానికి వాహనాలు పంపించాలని ఆదేశాలు జారీచేశామని తెలిపారు. ధాన్యం తడవకుండా కేంద్రాలవద్ద తాత్కాలిక నిల్వ సదుపాయాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు హామీఇచ్చారు.

## ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

**బచ్చన్నపేట, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా పోలీసుశాఖకు సమాచారం ఇవ్వాలని, ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని బచ్చన్నపేట ఎస్ఐ ఎ.శ్రీకాంత్ అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ అర్రె రవికుమార్ అధ్యక్షతన కమ్యునిటీ పోలిసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ యువతకు ప్రజలకు సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు నేర్చుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ భానుచందర్ గౌడ్, కేసిరెడ్డిపల్లి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ సంస్థచే ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ బహుకరణ



**జనగామ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

ప్రభుత్వ స్కూల్ పిల్లలకు సేవ చేయాలనే దృక్పథంతో ఇన్ఫోసిస్ సంస్థ వారు జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలలకు కంప్యూటర్ బహుకరించారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ప్రతినిధి రాపాక స్వాతినాగరాజు మాట్లాడుతూ ఇన్ఫోసిస్ వ్యవస్థాపకురాలు సుధామూర్తి ఆశయాల మేరకు బాలికవిద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బాలికలు ఎక్కువ శాతం ఉన్న పాఠశాలలకు ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా ప్రతీవిద్యార్థికి కంప్యూటర్ చేరేవిధంగా మా సంస్థల్లోని కంప్యూటర్లను ఉచితంగా బహుకరిస్తున్నామని, భవిష్యత్తులో ల్యాప్‌టాప్‌లను కూడా బహుకరిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు కూడా ఏఐ నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, వారు ఎక్కడా కూడా వెనుకబడకూడదనే లక్ష్యంతో మా కంప్యూటర్ బహుకరణ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి పిల్లవాడు టెక్నాలజీని నేర్చుకొని శాస్త్ర, సాంకేతికరంగంలో ముందుండాలని, గవర్నమెంట్ స్కూల్ పిల్లల మొహాలలో చిరునవ్వు చూడాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. జనగామ జిల్లాలోనీ వివిధ మండలాల పాఠశాలలకు ఈ విడతకు దాదాపు 70కంప్యూటర్‌లను బహుకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రతినిధి రాపాక స్వాతి నాగరాజుతో పాటు పీఆర్‌టీయు టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్, దేవరుప్పుల మండల అసోసియేట్ ప్రెసిడెంట్ శివగారి కిరణ్‌కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురిజాల సొసైటీలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

నర్సంపేట,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

గురిజాల సొసైటీలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సర్పంచ్ బానోత్ కవిత డిమాండ్ చేశారు. శనివారం గుంటూరు పల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు కవిత మాట్లాడుతూ గురిజాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ పభుత్వంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గురిజాలతో పాటు సొసైటీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మక్కలు కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని అన్నారు. గతంలో గుంటూరు పల్లి గ్రామంలో రైతులకు ఇబ్బంది ఉండకుండా లారీలను తీసుకువచ్చి గ్రామంలోనే మక్కలు కేసీఆర్ ప్రభుత్వంలో కొనుగోలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాలలో రైతులు చాలా మంది మక్కలు సాగు



చేశారని కొనుగోలు కేంద్రం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గురిజాల సొసైటీ పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒక ఎకరాకు 24 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తాం అని చెప్పడం సరి అయింది కాదని ఒక ఎకర రైతుకు సుమారు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పండిన పంటను మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి, న్యాయవాది మోటురి రవి, మాజీ ఎంపీటీసీలు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, కొంగరి సుబ్బారావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, చుండు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, చుండు ఈశ్వరరావు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్, చుండు వెంకటేశ్వర్లు (బాబు), చుండు నవీన్, కొంగరి మురళి, పెండ్యాల శ్రీనివాస్, కొర్ర వాగ్య, ర్నాపాక నాగేష్, చిన్నపెల్లి పూర్ణ కుమార్, భీమినేని శ్రీకాంత్, కోసూరి చిరంజీవి, వంకంటి చిన్న వేణు, చుండు శేషమ్మ, ఎర్రం పూర్ణమ్మ, చుండు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నర్సంపేట,ఏప్రిల్ 25,ప్రభాతవార్త

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బలహీనపడుతూ రాబోయే రోజుల్లో ఉపాధి హామీని పూర్తిగా ఎత్తివేయడం కోసం మోడీ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు చేయడంలో భాగంగానే ఉపాధి హామీ పని చేసిన నాలుగు నెలలు గడిచిపోతున్నప్పటికీ ఇప్పటివరకు కూలీలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేసిన కూలీల డబ్బులను ఆపటం ఏంటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వాల పై ధ్వజమెత్తారు. శనివారం పెండింగ్ బిల్లులు చెల్లించాలని నర్సంపేట ఎంపీడీవో కార్యాలయంలో డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వేతనాలు రావడం లేదని సరైన కూలీ గిట్టుబాటు కావడం లేదని మంచినీళ్ల సౌకర్యం గాయాలయితే పట్టించుకున్న వారే లేరని టెంట్లు పనిముట్లు ఇచ్చేవారే కరువయ్యారని గతంలో లాగా ఈ పని లేదని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని దాని స్వరూపాన్ని మార్చేశాడని అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ కోట్లాదిమంది ప్రజలకు పని కల్పించే చట్టాలను తుంగలో తొక్కి భూమిలేని పేదలు జీవించాలంటే రోజురోజు దినదిన గండంగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బస్కే మొగిళి, గట్ల నర్సింగరావు, కాటిపాకల చేరాలు, శనిగరపు బంటి, బస్కే రవి, జన్ను సారంగం, జన్ను అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ది దిగజారుడు రాజకీయం

నర్సంపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం ముత్తోజిపేటలో శవరాజకీయాలు చేసి దిగజారుడు రాజకీయానికి పాల్పడటాన్ని ఆయన స్థాయికి తగదని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ కాంపెల్లి వీణ విజేందర్‌రెడ్డిలు విమర్శించారు. శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ డ్రైవర్ శంకర్‌గౌడ్ అంత్యక్రియల సందర్భంగా పరామర్శ కోసం వస్తానని చెప్పిన బండి సంజయ్ శవాన్ని పట్టుకొని నడిరోడ్డుపై పరిగెత్తడం చూస్తే రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఏ స్థాయికి దిగజారాడో అర్ధమవుతుందన్నారు. కేంద్ర మంత్రిలా ఉండి కార్పొరేటర్ల వ్యవహరించి తన



దిగజారుడు తనాన్ని నిరూపించుకున్నాడన్నారు. కేవలం రాజకీయ పబ్బం కోసమే శవ రాజకీయం చేసి విమర్శలు గురయ్యాడని విమర్శించారు. పెద్దస్థాయిలో ఉన్న నాయకుడు ఓ కార్యకర్తలాగ వ్యవహరించిన తీరు సరికాదన్నారు. శంకర్‌గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేశాడని, ప్రభుత్వం తరుపున రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసి, సొంతంగా రూ.5లక్షలు ప్రకటించి ఆదుకున్నాడన్నారు. కేంద మంత్రి స్థాయిలో ఉండి కనీసం ఆర్థిక సహాయం అందించలేని బండి సంజయ్ ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడటం సరికాదని, అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైతం రాజకీయ పబ్బం కోసమే ముత్తోజిపేటలో ఆందోళనలు నిర్వహించారన్నారు. రెండు పార్టీలు శవ రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన పెద్ది

నెక్కొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామ సర్పంచ్ దగ్గు గాంధీ తాత దగ్గు వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం దశదిన కర్మ కార్యక్రమనికి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి అనంతరం గ్రామంలోని పలువురి అనారోగ్య బాదితులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని



సూరయ్య, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగాపాణి, కట్కూరి నరేందర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, మాజీ సర్పంచ్ బొల్లెబోయిన విరస్వామి, కారింగుల సురేష్ గౌడ్, ఈదునూరి వెంకన్న, దేవానబోన విరభద్రం, మాతంగి రాజు, రెడ్లవాడ సర్పంచ్ దగ్గు గాంధీ, ఉప సర్పంచ్ మేకల ప్రవీణ్, మేకల వెంకటనారాయణ, గుండెబోయిన శ్యామ్, జిల్లా ప్రేమ్, మాలోతు రాజశేఖర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# తిమ్మంపేటలో ఉచితవైద్య శిబిరం



దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హన్మకొండ యసిశ్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో డా.పృథ్వీరాజ్ 67మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం డా.చైతన్య స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు చేశారు. కంటి పరీక్షలు, అపెండెక్స్, క్యాన్సర్, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేషం మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఏలు రడం కవిత, తోటకూరి లావణ్య, సంకటి రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభ వివరాలు పూర్తి స్థాయిలో సేకరించాలి



దుగ్గొండి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

జనాభ గణన వివరాలు పూర్తిస్థాయిలో సేకరించాలని స్థానిక ఎంఆర్వో ముస్కు సమ్మక్క అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం జనాభ గణన శిక్షకుల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన గణన 2027 కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వీయగణన విధానానికి ఈనెల 26 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అరుందతి, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఏవో శ్యామ్, జిల్లా గణాంక అధికారి సుభాష్, సతీష్, ఏఎస్‌వో పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం



చెన్నారావుపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి కాట రంజిత్‌ను చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వీడ్కోల సన్మానం నిర్వహించారు. రంజిత్ చెన్నారావుపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీ అయ్యారు. ఇతని స్థానంలో రాయపర్తి మండలం నుండి నర్సయ్య కార్యదర్శిగా బదిలీపై వచ్చారు. కాగా సర్పంచ్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన కార్యదర్శికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కార్యదర్శిగా రంజిత్ గ్రామంలో తనవంతు కృషి చేశాడన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పనులు చేపట్టి ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**

**ఒడితలలో మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం**



చిట్యాల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు,పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. మధుసూదన్ , మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు మలేరియా వ్యాధి నివారణపై కీలక సూచనలు చేశారు. మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు వల్ల వస్తుందని చెప్పారు. దీని పర్యవసానంగా తీవ్రమైన జ్వరం, చలి వణుకులు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. సరైన సమయంలో వైద్య పరీక్షలు, చేసుకుని చికిత్స పొందితే మలేరియాను పూర్తిగా నయం చేయవచ్చని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందుబాటులో ఉందని వివరించారు.మలేరియా నివారణ కోసం ప్రజలు తమ పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల పెరుగుదలను అరికట్టాలని సూచించారు. దోమతెరలు ఉపయోగించడం, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటిస్తే, దోమల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తలు , ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని మోనిక , జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సుధాకర్ , జిల్లా అకడమిక్ రమేష్ , సబ్ యూనిట్ అధికారులు హలీం , ఇతర వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు , జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## 30 ఎకరాల్లో కాలిన మొక్కజొన్న పంట

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్25:



కరెంట్ షాట్ సర్క్యూట్ తో మొక్క జొన్న పంట 30 ఎకరాల్లో కాలిన సంఘటన మండలంలోని పెద్దకోమటిపల్లి గణేష్ పల్లి గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ప్రమాదవశాతు ట్రాన్స్ ఫార్మర్ నుండి వెలువడిన మంటలతో పక్కనే ఉన్న మొక్క జొన్న పంటకు నిప్పు అంటుంది. దీంతో ఆ మంటలు చుట్టుపక్కల పంటలకు వ్యాపించడంతో వాదాపు 30 ఎకరాల్లో మొక్క జొన్న పంట కాలిపోయింది. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పంది. పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు. ఘటన స్థలాన్ని ఆర్ఐ శివరామకృష్ణ సందర్శించి వివరాలను అడిగి తెలుకున్నారు.

## నలమాస కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు బహుకరణ

చిన్నగూడూర్ ప్రభాత వార్త, ఏప్రిల్ 25,

చిన్న గూడూరు క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఆదివారం నుండి 30 వరకు జరిగే గ్రామస్థాయి టోర్నమెంట్ కోసం క్రీడాకారులకు డా" నలమాస కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలమాస కృష్ణ హైకోర్టు న్యాయవాది క్రికెట్ కిట్టు ను అందించడం జరిగింది. అదేవిధంగా కీర్తిశేషులు మన్నే శంబయ్య జ్ఞాపకార్థం వారి వారసులు క్రికెట్ క్రీడాకారులకు ఆడుకోవడానికి స్థలాన్ని ఇవ్వడం జరిగింది. .ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జీవన్, వార్డు సభ్యులు మరియు క్రీడాకారులు లింగరాజు, అజయ్, శివ, ప్రమోద్, మధు,సుమన్, సోమన్న, శేఖర్, నాగేష్, నవీన్ అనిల్, ఇస్మాయిల్, పాఠశాల విద్యార్థులు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.నలమాస కృష్ణ కు చిన్న గూడూరు గ్రామ క్రీడాకారుల తరపున అభినందనలు తెలిపారు.



## మరణంలోనూ మానవత్వం నేత్రదానం చేసిన శ్రీధర్ కుటుంబం

మొగుళ్లపల్లి, ,ప్రభాతవార్త, ఏప్రిల్ 25:



మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పసరగొండ శ్రీధర్ వృత్తి రిత్య హైదరాబాదు లో నివాసముంటు,శుక్రవారం గుండెపోటుతో మరణించగా, నేడు ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పుట్టెడు దుఃఖంలోనూ భార్య స్వప్న,కుమారుడు బాలరాజు, తల్లి సరలక్ష్మి తీసుకున్న నిర్ణయంతో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సిబ్బంది నేత్రాలను సేకరించారు. మరణానంతరం కూడా మరొకరికి చూపునివ్వడం గొప్ప విషయమని గ్రామస్తులు ఈ కుటుంబాన్ని అభినందించారు.

## చిక్సిత కోసం ఎల్ఓసి అందజేత

**మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు**

మల్హర్ రావు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బద్రి శశిధర్ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కొరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కోరగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్త వీరికి 2 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఆపదలో అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు శశిధర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా వెంకట్రాం నరసయ్య

చిట్యాల ఏప్రిల్ 25 ప్రభాతవార్త :





మండల కేంద్రంలో వెంకట్రావుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల నూతన కమిటీ నీ ఏకగ్రీవంగాగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారిగా జోన్ బాధ్యుడు చేరు ప్రభాకర్ తెలిపారు. డిటిఫ్ మండల అధ్యక్షుడిగా ఎంపీ యుపిఎస్ విద్య ముత్తారం పాఠశాల ఉపాధ్యాయుడు వి వెంకట్రాం నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎంపీపీ ఎస్ ఎస్ వెంకట్రావుపల్లి పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడు చిరంజీవి లను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని ప్రభాకర్ తెలిపారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా ఎం సుధాకర్ శంకర్ , విజయలక్ష్మి , రాంసింగ్ లను నియమించామన్నారు. ఉపాధ్యక్షులుగా వసంత, రాజు, రమేష్, కార్యదర్శులుగా బిక్షపతి , దేవేందర్, సుమలత , సరళదేవి , ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎస్ వెంకట ప్రసాద్ రమేష్ ,సల్మా లను అనుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా జోన్ బాధ్యుడు చేరు ప్రభాకర్, నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రామ్ నరసయ్య , చిరంజీవి లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరక్ష్య వైఖరి విడనాడాలని అన్నారు. ప్రజా ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. ఇందుకు 2026 27 వార్షిక బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించడానికి బదులుగా 8 శాతం మాత్రమే విద్య కు కేటాయించడం జరిగిందని నా రూపంలో గుప్పించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**సర్పంచ్ తౌటం లక్ష్మి**

**చలివేంద్రం ఏర్పాటుపై ప్రయాణికుల హర్షం**

చిట్యాల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య చలివేంద్రాన్ని ఆరంభించారు. మండల కేంద్రంలో వేసవి కాల నేపథ్యంలో ప్రయాణికులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తౌటం లక్ష్మి అన్నారు. ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షదాయకమని ప్రయాణికులు ప్రశంసించారు. అయితే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ఫ్లెక్సీ పై కీర్తిశేషులు రామ్ రెడ్డి, రాజయ్య విలేకరుల ఫోటోలు ప్రచురించడంపై పత్రికా విలేకరులు, మృతుల కుటుంబ సభ్యులు సర్పంచ్, పాలకవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యుడు తౌటం నవీన్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యంగా ఉంటాం

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాత వార్త :**
మన పరిసరాలు బాగుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ మలేరియా అంతం మన పంతం అనే నినాదాన్ని ఇవ్వడం జరిగినదని అన్నారు.వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను



పాటించాలని, మురికి గుంటలను పూడ్చివేయాలని చెత్తాచెదారాలు లేకుండా చూడాలని పరిసరాలు బాగున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దోమల వలన వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బారిన పడకుండా ఉండాలంటే దోమ తెర వాడాలని కోరారు. అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ప్రతి సంవత్సరం పట్టణంలో మాలా తీయల్ స్ప్రే మున్సిపాలిటీ సహకారంతో చేయించడం జరుగుతుందన్నారు. గతేడాది 7 కేసులు ఉంటే ఈ సంవత్సరం ఒక కేసు మాత్రమే నమోదు అయిందని తెలిపారు. చాలావరకు తగ్గుముఖం పట్టిందని, ఇదే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన మురికి కాలువలు శుభ్రపరచుట వలన డ్రైనేజీ వ్యవస్థను క్లీన్ చేయడం వలన మలేరియా వ్యాధి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. దీనికి ప్రజల సహకారం తప్పకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ సబ్ యూనిట్ ఆఫీసర్ గోపీచంద్, హెల్త్ యక్షి స్టన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రాజేందర్, విజయ కుమారి, సుమలత, అశ్విని, అనిత సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## 15 ఏళ్ల లోపు వయస్సు బాలికలు హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవాలి

### డాక్టర్ విజయ్ కుమార్..

**బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 25**



15 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. మండలం కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు (హెచ్ పి వి) వ్యాక్సిన్ ఇవ్వడం మొదలుపెట్టినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి 14 ఏళ్ల వయసుగల బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ ను ప్రభుత్వం ఉచితంగా అందించి క్యాన్సర్ కు కారణం అయ్యే హెచ్‌పివి వైరస్ నుండి బాలికలకు ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందన్నారు.ఈ వ్యాధిని నివారించడానికి హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యం.ఈ వ్యాక్సిన్ ను 15 ఏళ్ల ఆడపిల్లలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ఆశ వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 25.**



రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకన్నగూడెం వరకు బీటీ రోడ్డు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఈ రహదారి ఎంతో కీలకమని,ఈ రోడ్డు మంజూరు అయితే ఆ ప్రాంత అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మంత్రి సీతక్క వినతిని సానుకూలంగా పరిశీలించి అతి త్వరలోనే రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల విద్యా పయనానికి కొత్త దశ

### - అంగన్వాడి నుంచి ఘన వీడ్కోలు

**మరిపెడ, ఏప్రిల్ 25:ప్రభాత వార్త;**
మరిపెడ పట్టణంలోని అంగన్వాడి పాఠశాలల్లో చదువుకున్న చిన్నారులకు వారి విద్యా ప్రయాణం పూర్తయిన సందర్భంగా డిగ్రీల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "నేటి బాలలే రేపటి పౌరులు" అనే సందేశాన్ని ప్రతిపాదిస్తూ కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిషనర్ విజయానంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, అంగన్వాడీ ఎల్లమ్మ, కౌన్సిలర్ జియో రమేష్, కౌన్సిలర్ బేబీ రవి,అంగన్వాడీ టీచర్లు , తదితరులు హాజరై చిన్నారులకు డిగ్రీలు అందజేశారు. అంగన్వాడి సిబ్బంది పిల్లల అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ సందర్భంగా చిన్నారులు తమ అంగన్వాడీ పాఠశాల జీవితాన్ని ముగించుకుని, కొత్త విద్యా దశలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు



## ఆర్టీసీ కార్మికులకు ఊరటనిచ్చిన ప్రజా ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విసారపు శ్రీపాల్ రెడ్డి

**మరిపెడ, ఏప్రిల్ 25:ప్రభాత వార్త:**



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రభుత్వం పెద్దమనసు చాటుకుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విసారపు శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వచ్చిందని, రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మరోసారి తన నిబద్ధతను చాటుకుందని తెలిపారు.గతంలో కార్మికులు నెలల తరబడి ఆందోళనలు నిర్వహించిన సందర్భాలను గుర్తుచేస్తూ, అప్పుడే సమస్యలు పూర్తిగా పరిష్కరించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఆ సమయంలో పలువురు కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు.అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలను ప్రస్తావిస్తూ, ఆ సమయంలో బాష్పవాయువులు, వాటర్ క్యానన్‌లు ఉపయోగించారని తెలిపారు. అనంతరం ఎన్నికల నేపథ్యంలో ఆ చట్టాలను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## భజన తండా, పరకాల జాల తండాలలో 25 కేవీ ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభోత్సవం

**మరిపెడ,ప్రభాతవార్త ఏప్రిల్ 25;**



మరిపెడ మండల గ్రామపంచాయతీ పరిధిలోని భజన తండా మరియు నేతావత్ పరకాల జాల తండాలలో 25 కేవీ ట్రాన్స్ఫార్మర్లను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రావు, ఎల్లంపేట ఏఈ రుబీన బేగం, లైన్మెన్ సోలమన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు కొండయ్య , వార్డ్ సభ్యులు బానోతు బాల, బానోతు అమ్మి లక్ష్మి ., బానోతు నాగు, నేతావత్ పద్మ, వెంకటేష్, నేతావత్ కిష్ట తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ నాయకులు బానోతు పరమేష్, బానోతు అనిల్, బానోతు ప్రశాంత్, బానోతు మోతిలాల్, అంగన్వాడీ టీచర్ బానోతు కవిత గారు, ఆశా వర్కర్ సునీత గారు, నిల్పుత్రి గ్రామపంచాయతీ సర్పంచ్ తొట్టి గౌతం గారు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ రెండు తండాలలో ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభంతో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఏఈ మరియు లైన్మెన్ లకు గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ సీఎంని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం,ప్రభాతవార్త,ఏప్రిల్ 25**



ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రహదారులు,మౌలిక వసతులు,అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల విడుదల,నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎంకి వివరించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమస్యలను శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

## కొండూరు అయోధ్య మరణం

### కుటుంబానికి అండగా గ్రామ నాయకులు

**మరిపెడ, ఏప్రిల్ 25:ప్రభాత వార్త;**
మరిపెడ మండలంలోని అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. రంగాపురం ఉమ్మడి తానంచర్ల మాజీ సర్పంచ్ కొండూరు వెంకన్న గారి సొంత తమ్ముడు కొండూరు అయోధ్య గారు శనివారం ఉదయం మరణించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీర రవి నాయక్ , గ్రామపంచాయతీ ముఖ్య నాయకులు కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల నిర్వహణకు సహాయంగా రూ. 5,000/ ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు.

## కెసిఆర్ హయాంలోనే
# అనేక అభివృద్ధి పనులు

**కేసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త......**

కెసిఆర్ హయాంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ప్రజల సంక్షేమమే బి ఆర్ ఎస్ పార్టీ ఏకైక లక్ష ్యం అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అన్నారు. మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గపు ఇంచార్జ్ గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం నిర్వహిస్తున్నామని అన్నారు.. అలాగే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాత ప్రజా సంక్షేమ ప్రదాత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ రాష్ట్ర రైతన్ననికి కాళేశ్వరం



అనే బృహత్తర ఎత్తిపోతల పథకం ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా దాని నిర్మించి తెలంగాణ రాష్ట్రంలో అన్ని గొలుసు కొట్టు చెరువులకు నీళ్లు అందించి భూగర్భ జలాలను పెంచినారు రైతుల యొక్క కష్టాలను దృష్టిలో పెట్టుకొని రైతుబంధు నిరంతరం 24 గంటలు విద్యుత్ సరఫరా పండిన పంటలను ప్రభుత్వం పరంగా కొనుగోలు చేసి రైతుకు కష్టం లేకుండా చేసినారు దీనిని చూసి ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ పార్టీ నేతలకు నానా ఇబ్బంది పెట్టుకుంటూ లేనిపోని కమిషన్లు వేసి కేసులు పెట్టిన కోర్టుల చుట్టూ తిప్పుతూ చేసిన అభివృద్ధి పద్ధతిగా లేదని తిరస్కరించి ప్రజల్లో దుష్ప్రచారం నిర్వహిస్తుంది ప్రభుత్వం వేసిన అర్జీలను హైకోర్టు గత పాలకుల తప్పులేదని తేల్చి చెప్పిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది చెంపపెట్టు కాళేశ్వరాన్ని ఏదో ఒక పిల్లర్ క్రాకు వస్తే ఇది కూలిపోయిందని పనికిరాదని ప్రచారం నిర్వహిస్తూ ఎన్ని రోజులు ప్రజాసంక్షేమాన్ని మరిచి పాలన కొనసాగిస్తున్నారు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు రిటైర్డ్ ఎంప్లాయిస్ కి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఈరోజు వారి ఆత్మహత్యలకు చావులకు దారి చూపెట్టినారు ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచి అన్ని వర్గాల ప్రయోజనాన్ని తాకట్టు పెట్టి ప్రజాపాలనాన్ని కొనసాగిస్తున్నారు అన్ని వర్గాలకు ఎలాంటి ప్రయోజనాలు కల్పించకుండా తప్పుడు ప్రచారాలు నిర్వహించుకుంటూ గత పాలకులను నిందించడమే ఏకైక ఎజెండా గా పెట్టుకుని పరిపాలన కొనసాగిస్తున్నారు ఇప్పటినుంచి రైతులకు గాని ఉద్యోగస్తులకు గాని ఎలాంటి ఆపద వచ్చిన బి ఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చాలని నెరవేర్చకుంటే ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని మండల పార్టీ హెచ్చరిస్తున్నది మొక్కజొన్న రైతులకు వారి మొక్కజొన్నలను కొని ఆదుకోవాలని మండల పార్టీ కోరుచున్నది రైతులకు నిరంతరం విద్యుత్తు నీరు అందించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలుపాలని మండల పార్టీ కోరుచున్నది ఆర్టీసీ కార్మికుల కోరికలను వెంటనే అమలు చేయాలని మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు ఒక్క ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నది అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించి వారికి ఆదుకోవాలని నిరుద్యోగ యువతను ఉద్యోగాలు ఇచ్చివారి జీవితాలకు వెలుగు నింపాలని అని అన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు ఎలాంటి అపోహల గురి కాకుండా ధైర్యంగా ఉండాలని అన్ని వర్గాల ప్రజలను కోరినారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ , ఊకంటి యాకూబ్ రెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లు జాటోత్ సుజాత హరినాయక్ వినయ్ రెడ్డి ఆగే రాము దూదేపాక కృష్ణ ,మేకల శారద సురేష్ ,పైరాల శరత్ , పురం రాజమణి రమేష్ , సర్పంచులు ఈసం లక్ష్మీ ్మనారాయణ, ఎదరబోయిన సూరయ్య బాలాజీ,జ్యోతి శ్రీనివాస్ , మాజీ సర్పంచులు హరి రామ్ ముఖ్య నాయకులు పందుల సంజీవ తోట శీను బానోత్ వెంకన్న మాజీ ఎంపిటిసిలు కొమ్ము రాహులు, దుబ్బాక వెంకన్న , చందు, యనమల్ల ప్రభాకర్ ,రాయుడు కూన భద్రాద్రి, లింగాల పిచ్చయ్య, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ధర్నా

**నెల్లికుదురు ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

మండలంలోని మునిగలవీడు గ్రామంలో రైతులు తమ వరి పొలాలను కోసి మార్కెట్లో ధాన్యాన్ని ఆరబోసుకుని రోజులు గడుస్తున్న ఇంతవరకు కొనుగోలు ప్రారంభం చేయకుండా అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహించిన రైతాంగం శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు ఆధ్వర్యంలో మహబూబాబాద్, తొర్రూరు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా



నిర్వహించారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అధికారుల అలసత్వాన్ని నిరసించారు ఈ సందర్భంగా నవీన్ రావు మాట్లాడుతూ రైతులు తమ వరి పొలాలను కోసి మార్కెట్ లో కి ధాన్యాన్ని తరలించి రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు,నిర్వాహకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని వేసవి ఎండలకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టనట్టు ఉండటం బాధాకరమని అన్నారు గ్రామంలో రైతులపై రాజకీయాలు మాని త్వరితగతిన వరి ధాన్యాన్ని కాంటాలు వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అధికారులు ఇలాగే అలసత్వం వహిస్తే జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేయడానికైనా వెనకాడమన్నారు రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను ఇబ్బందికి గురి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు అకాల వర్షాలు వస్తే రైతుల తడిసిన ధాన్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు రైతుల ధర్నా కారణంగా రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు కాంటాలు నిర్వహించేలా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని నచ్చ చెప్పి ధర్నా విరమింప చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మనబోయిన మల్లయ్య, పార్టీ అధ్యక్షులు సూర్య ప్రకాష్, వార్డు సభ్యులు మాడుగుల మధు, భుక్య రమేష్, బానోత్ కళ్యాణి రైతులు పాల్గొన్నారు

## నీటిని సక్రమంగా వినియోగించండి

**ఆర్ డబ్ల్యు ఎస్ డీఈఈ విఎస్ శ్రీనివాస్**

**నెల్లికుదురు ఏప్రిల్ 25 ప్రభాతవార్త :**

వేసవికాలంలో నీటిని పొదుపుగా వాడి సక్రమంగా వినియోగించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్ డబ్ల్యు ఎస్ డీఈఈ వి ఎస్ శ్రీనివాస్ అన్నారు శనివారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ డా" చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జల మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం అనేక రకాలుగా గ్రామాల్లో గ్రామ పంచాయతీల ద్వారా నీటి సరఫరా చేస్తుందని నీరు ప్రతి జీవరాశికి ప్రాణాధారం కనుక ప్రజలు నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకొని బాధ్యతగా ఉండాలన్నారు ప్రభుత్వ అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా జరుగుతున్న ట్యాంకులలో క్లోరినేషన్ చేస్తూ ప్రజారోగ్యం కాపాడుతున్నారని ప్రైవేటు మినరల్ ప్లాంట్ల ద్వారా వచ్చే త్రాగునీటి కన్నా ప్రభుత్వం అందిస్తున్న మీరు ప్రజల ఆరోగ్యానికి శ్రేయస్కరమని నిపుణత కలిగిన అధికారులు గ్రిడ్, ఇంట్రా, ద్వారా పంపింగ్ అవుతున్న నీటిని ఎప్పటికి అప్పుడు పర్యవేక్షి స్తూ ల్యాబ్ లలో పరీక్షి స్తూ ప్రజారోగ్యం కోసం పాటుపడుతున్నారని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామ పంచాయతీల ద్వారా సరఫరా చేసే నీరును సేవించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇంట్రా ఏఈ అరుణ్ , గ్రిడ్ ఏఈ నిశాంక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు అనూష, వంశీ, యాకూబ్ పాషా పంచాయతీ కార్యదర్శి ఎర్ర రవి, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, వార్డు సభ్యులు బొల్లు మురళి,స్వరూప, పరశురాములు, అనంతలక్షి ్మ, ఎల్లమ్మ, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల సోమయ్య,ఏఎన్ఎం, ఎఫ్ ఎ,అంగన్వాడి, ఆశ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు






## వాసవి మాత జయంతికి అధికారిక గుర్తింపు పట్ల హర్షం

**గత ప్రభుత్వ నిరక్ష్యాన్లికి ముగింపు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూరెల్లి సతీష్**

**ఇనుగుర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల ఆర్యవైశ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో ఈ జయంతికి అధికారిక గుర్తింపు లేకపోవడం ఆర్యవై శ్యులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం చారిత్రా త్మకమన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు ఆయన జిల్లా ఆర్యవైశ్య సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు.



## వీరారెడ్డిపల్లిలో పాఠశాల ప్రహరీ ప్రారంభం

**10 లక్షల విలువైన పనులను ప్రారంభించిన సర్పంచ్ మీటు నాయక్**

**ఇనుగుర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**

రాము తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వీరారెడ్డిపల్లి తండాలో



నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను స్థానిక సర్పంచ్ భూక్యా మీటు నాయక్ శనివారం నాడు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భద్రత కోసం స్థానిక ఎమ్మెల్యే ఈజీఎస్ నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి నేడు అందుబాటులోకి తెచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. బడికి రక్షణ గోడ నిర్మించడం పట్ల తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ఆకాంక్షి స్తూ, నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి, సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈర్లు నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ రామన్న, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు ధరావత్ నరసింహ, బానోతు సోమన్న, బానోతు వెంకన్న, ఇస్లావత్ హనుమ, ఇస్లావత్ వెంకన్న, బానోతు నిమ్మా తదితరులతో పాటు తండా ప్రజలు పాల్గొన్నారు.

# లక్క పురుగులు ఇబ్బంది పెడుతున్నాయి

*గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

చీకటి పడితే చాలు కుప్పలు తెప్పలుగా వస్తున్న లక్క పురుగులు (రెక్కల పురుగులు) ఇళ్లల్లోకి చేరి ఇబ్బందులు పెడుతున్నాయంటున్నారు గూడూరులోని శివాలయ వీధి వాసులు. ఇటీవల వారం రోజులుగా ఈ పురుగుల తాకిడి ఎక్కువగా ఉంటున్నదని, తలుపులు తీయలేని పరిస్థితి ఉంటున్నదని అంటున్నారు. పట్టణ సమీపంలోని పాకాల వాగు ఒడ్డున ఉన్న ఓ మార్కెట్ గిడ్డంగి నుండి ఈ లక్కపురుగు చుట్టుపక్కల వ్యాపిస్తున్నట్లు చెపుతున్నారు. నెక్కొండ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గిడ్డంగి ప్రస్తుతం ఎస్‌డబ్ల్యుసి ఆధీనంలో ఉంది. సిఎంఆర్ స్కీం ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన మిల్లుల నుండి తరలించిన సన్న బియ్యం బస్తాలను ఈ గిడ్డంగిలో నిల్వ చేసి ఉంచారు. సుమారు 90 వేల బియ్యం బస్తాలు ఇందులో నిల్వ ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ మధ్య కాలంలో ఈ గిడ్డంగి నుండి లక్క పురుగులుగా చెప్పుకునే రెక్కల పురుగులు సాయంత్రం వేళ బయటకొచ్చి పరిసర ప్రాంతాల్లోకి వ్యాపిస్తున్న క్రమంలో ఆయా ప్రాంతాల్లోని నివాసగృహాల వారు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంపులుగా వస్తున్న పురుగు ఇళ్లన్నీ కమ్ముకుంటున్నాయని, చిన్న పిల్లల ఉన్న వారు ఈ పురుగుల ద్వారా ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు.

**వారం రోజులుగా ఇబ్బంది పడుతున్నాం: మాజీ వార్డు సభ్యురాలు అనిత**

ఇటీవల రెక్కల పురుగులు ప్రతి రోజు సాయంత్రం వేళ గుంపులుగా వస్తున్నాయని, దీని వల్ల రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నామని



శివాలయం వీధికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు నూకల అనిత తెలిపారు. తులుపులు తీసి ఉంచాలంటే భయమవుతున్నదని, భోజన పదార్థాలపై కూడా వాలుతున్నాయని అన్నారు. పక్క బట్టలపై కూడా పాకుతున్నాయన్నారు. వాగు ఒడ్డున ఉన్న గోదాం నుండి వస్తున్న ఈ లక్కపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

**పురుగు రాకుండా స్ప్రే చేశాం: గోదం ఇంచార్జి సందీప్**

గిడ్డంగిలో బియ్యం బస్తాలు నిల్వ ఉన్న కారణంగా లక్కపురుగు రాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని గోదాం ఇంచార్జి దాసరి సందీప్ తెలిపారు. రెండు రోజుల క్రితం కూడా ఈ లక్క పురుగును గమనించి వెంటనే వాటి నివారణకు చెందిన మందును పిచికారి చేయడం జరిగందని, అదేవిధంగా కొన్ని ట్యాబ్లెట్లు పెట్టి బస్తాలపై పూర్తి స్థాయిలో కవర్లు కప్పడం జరిగిందన్నారు. గోదాం నుండి ఇక లక్క పురుగు వ్యాపించే అవకాశం లేదని తెలిపారు.

## గూడూరులో పెట్రోల్ కటకట

*గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

ఇటీవలి కొన్ని రోజులుగా గూడూరు ప్రాంతంలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ తరచుగా అందుబాటులో లేక ఇటు వాహన దారులు, అటు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. స్టాకు అందుబాటులో ఉండడం లేదని పెట్రోల్ బంకులు ఒకరోజు తీసి ఉంటే మరో రోజు మూసి ఉంచుతున్నారు. గూడూరు పట్టణ శివారులో ఇండియన్, బిపిసి, నయారా బంకులు ఉండగా, మండలంలోని బొల్లెపెల్లి సమీపంలో జిసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ ఒకటి ఉంది. కాగా స్థానికంగా నర్సంపేట రోడ్డులో ఉన్న హనుమాన్ పెట్రోల్ బంక్‌లో మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ స్టాక్ లేకపోవడంతో బంకు మూసి ఉంచారు. శనివారం సాయంత్రం వరకు కూడా పెట్రోల్, డీజిల్ ఈ బంకులో అందుబాటులో లేదు. అయితే రాత్రి వరకు స్టాక్ వస్తుందని యజమాని రాంచందర్ తెలిపారు. అదేవిధంగా మహబూబాబాద్ రోడ్డులోని సాయి పెట్రోల్ బంక్‌లో శనివారం మధ్యాహ్నం నుండి స్టాక్ లేక మూసివేసారు. అంతకు ముందు ఒక రోజు కూడా స్టాక్ లేక బంక్ మూసి ఉంచారు. శుక్రవారం స్టాక్ వచ్చినప్పటికీ శనివారం మధ్యాహ్నం వరకు ఐపోయినట్లు తెలిపారు. డిపోల ద్వారా తమ ఇండెంట్ ప్రకారం వెంటవెంటనే పెట్రోల్, డీజిల్ సరఫరా లేక స్టాక్ ఐపోగానే మూసి వేయడం జరుగుతున్నదని బంక్‌ల నిర్వాహకులు చెపుతున్నారు. నెక్కొండ రోడ్డులో ఉన్న మహేశ్వర పెట్రోల్‌బంక్‌లో కూడా పెట్రోల్, డీజిల్ అరకొరగా అందుబాటులో ఉన్నట్లు తెలిసింది. స్టాక్ కోసం వేచి ఉండి మూడు రోజులకోమారు లోడ్ వస్తే అది ఒక్కరోజులోనే అయిపోతున్నదని, పెట్రోల్, డిజిల్ కోసం ఎక్కడెక్కడి నుండో వస్తున్నారని ఆ బంక్ యజమాని ప్రవీణ్ తెలిపారు. దొరకదేమోనన్న భయంతో అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల కూడా ఈ ఇబ్బంది తలెత్తుతున్నదన్నారు. పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా ఎప్పటికప్పుడు అవసరానికి ఖరీదు చేసే వాహనదారులు, రైతులకు వారం రోజులుగా ఇబ్బందులు తప్పడం లేదు. డిపోల ద్వారా పెట్రోల్, డీజిల్ వెంటవెంటనే బంక్‌లకు సరఫరా చేయాలని కోరుతున్నారు.




## పది క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

### రెండు వాహనాలు సీజ్

*గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల నల్లబెల్లంతో పాటు వంద కిలోల పట్టిక, 20 లీటర్ల గుడుంబా పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు వరంగల్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సదరు వివరాలను వెల్లడించారు. డ్రగ్స్, గుడుంబా రహిత తెలంగాణాగా మార్చడానికి చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 21 నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో మండలంలోని మట్టెవాడ-ఇందిరానగర్ మార్గంలో ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల (వెయ్యి కిలోలు) నల్లబెల్లం, పటిక, సారాయి పట్టుకోవడం జరిగిందన్నారు. వీటిని తరలిస్తున్న మహబూబాబాద్ మండలం పూరి తండాకు చెందిన భూక్య వీరేందర్, ఇందిరానగర్ తండాకు చెందిన గుగులోతు రవీందర్‌లను అరెస్టు చేసి బెల్లం రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గూడూరు ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం రాత్రి రూట్‌వాచ్ నిర్వహిస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై గుడుంబా తరలిస్తున్న సర్వాపురం తండాకు చెందిన భూక్య రమేష్ పట్టుకోవడం జరిగిందని, అతని నుండి 6 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం అతనిపై బ్రిచ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నల్లబెల్లం, పటికను బీదర్‌లో తక్కువ ధరకు ఖరీదు చేసి ఇందిరానగర్‌తో పాటు పరిసర తండాల్లో గుడుంబా తయారికి అధిక ధరలకు విక్రయిస్తారని, తిరిగి వారి నుండి గుడుంబా ఖరీదు చేసి పట్టణాల్లో అమ్ముకుంటామని నిందితులు తెలిపారని చెప్పారు. నాటు సారా విక్రయం, బెల్లం, పటిక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్సైజ్ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టి ఈ దందాకు పాల్పడే వారిని పట్టుకొని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ కె నాగయ్య, ఎస్‌ఐ ఎన్ రజిత, గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్ భిక్షపతి, హెచ్‌సి బుచ్చయ్య, సత్యప్రసాద్, వరుణ్‌రెడ్డి, ఎస్‌ఐ రాజేశ్వరి, సురేష్, వీరస్వామి, వెంకన్న, శ్రీను, సాయి అభిలాష్, గద్దర్, భాగ్య పాల్గొన్నారని తెలిపారు.



## బంగారు పుస్తెలతాడు చోరీ

*గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

మండలంలోని చక్రుతండాలో శుక్రవారం రాత్రి లాకావత్ ద్వాలీ మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును దొంగలు ఎత్తుకు వెళ్లారు. ద్వాలీ తన ఇంటి ముందు ఆరబోసిన మిర్చి పంటకు కాపలాగా శుక్రవారం రాత్రి ఆరుబయట పడుకోగా రాత్రి ఒంటి గంట సమయంలో ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును దొంగ ఎత్తుకు వెళ్లాడని ఆమె శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ చోరీ సంఘటనలో ఇద్దరు దొంగలు ఉన్నట్లు గుర్తించినట్లు ద్వాలీ తన ఫిర్యాదులో పేర్కొందని ఎస్‌ఐ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సిసి టీవి పుటేజీలను పరిశీలిస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు. అపరచిత వ్యక్తుల పట్ట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.




## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

*గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

గూడూరు సమీపంలో మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఓ ద్విచక్రవాహనాన్ని వెనుకవైపు నుండి వస్తున్న కారు ఢీకొట్టిన సంఘటన శనివారం జరిగింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనం నడుపుతున్న మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన చలమల్ల వెంకటేశ్వర్లు తలకు తీవ్రగాయాలయ్యాయని ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ప్రమాద ఘటనలో రోడ్డు కిందకు దూసుకుపోయిన కారు ఫల్టీ కొట్టగా ద్విచక్రవాహనం కూడా రోడ్డు కిందకు దూసుకువెళ్లింది. గాయపడిన వెంకటేశ్వర్లును వెంటనే తొలుత స్థానిక సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్‌లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా కారు నడుపుతున్న వ్యక్తి హనుమకొండకు చెందిన భూక్య కిషన్‌గా గుర్తించినట్లు ఎస్‌ఐ తెలిపారు. క్షతగాత్రుడు వెంకటేశ్వర్లు భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో కారులో ఉన్న భార్యా భర్తలు ఇరువురు కూడా తీవ్రంగా గాయపడ్డారని, చికిత్స కోసం హనుమకొంద ఆసుపత్రికి తరలించడం జరిగిందని గూడూరుకు చెందిన వారి సోదరుడు మోహన్ తెలిపారు.

## మక్క రైతులకు నష్టం చేయవద్దు

*గూడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త*

కొనుగోలు కేంద్రాల వద్ద మొక్కజొన్న రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా, ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గజ్జి లింగన్న డిమాండ్ చేసారు. ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో నాయకుల బృందం శనివారం స్థానిక మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న రైతులను తూకంలో మోసం చేస్తున్నట్లు తమ ధృష్టికి వచ్చిందని, ప్రతి బస్తాకు 51 కిలోలు కాకుండా 50 కిలోలు మాత్రమే కాంటా పెట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వెంటవెంటనే గోనె సంచులు అందజేసి కాంటాల ప్రక్రియ వేగంగా చేపట్టాలని, తూర్పాల యంత్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు కనీసం ఐదు లారీలను తరలించే విధంగా చూడాలని, కొనుగోలు కేంద్రం వద్ద రైతుల కొరకు మంచినీటి సౌకర్యం, హమాలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు. వర్షంలో మొక్కజొన్న కుప్పలు తడవకుండా రైతులకు టార్పాలిన్లు అందజేయాలన్నారు. ఈ ఏర్పాట్ల దిశగా సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇ శ్రీశైలం, కొటెం అచ్చన్న, కొటెం వజ్జయ్య, కాడబోయిన నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*నెల్లికుదురు ఏప్రిల్ 25 ప్రభాతవార్త :*

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి,కాచికల్,రామన్నగూడెం, మదనతుర్తీ గ్రామాల్లో పిఎసిఎస్ నెల్లికుదురు, పిఎసిఎస్ శ్రీరామగిరి, ఐకెపి ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామాల సర్పంచులు చిర్ర యాకాంతం గౌడ్, బండి శ్రీనివాస్, వడ్లకొండ రాధా, ఇట్టే లీల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం వేరువేరుగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ రంగ సంస్థ లు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించే మద్దతు ధర పొందాలన్నారు అదేవిధంగా రైతులకు బోనస్ అందాలంటే కొనుగోలు కేంద్రా లలో ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు అధికారులు సూచించిన నిబంధనల కనుగుణంగా ధాన్యాన్ని సిద్ధం చేసుకుని కాంటాలు నిర్వహించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీల సీఈఓ లు బందారపు యాదగిరి, కత్తుల వెంకన్న, ఏపీఎం నరేంద్ర కుమార్ సీసీలు పుల్లయ్య, సోమన్న, వెంకన్న గ్రామైక్య సంఘాల ప్రతినిధులు మంజుల, విజయ, ఉమ, రాధిక, అరుణ ఆయా గ్రామాల ఉపసర్పంచ్ లో వార్డు సభ్యులు పాల్గొన్నారు



# ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి

**-జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా**

**అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026-2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని, వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, ముబీన్ అహ్మద్, జి. సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ న్యాయం అందాలి

**-ఫెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి..**

**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు...**

**-నెలవారీ నేర సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో


మాట్లాడుతున్న ఎస్పీ సంకీర్త్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతిభద్రతలు, కేసుల దర్యాప్తు పురోగతిపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.

**-దర్యాప్తులో వేగం బాధితులకు భరోసా...**

సమావేశంలో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్ (తీవ్రమైన), నాన్ గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ మరియు మిస్సింగ్ కేసుల వివరాలను ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన మరియు వేగవంతమైన దర్యాప్తు జరిపి, బాధితులకు తక్షణ న్యాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై జరిగే అత్యాచార మరియు పోక్సో కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, నిందితులకు శిక్ష పడేలా కోర్టులో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని స్పష్టం చేశారు.

**-లాంగ్ పెండింగ్ కేసులపై ఫోకస్...**

జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ఛేదనకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని ఎస్పీ సూచించారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు రావాల్సి ఉన్న కేసులను త్వరితగతిన ఫాలోఅప్ చేసి పూర్తి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అదృశ్యమైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

**-విజిబుల్ పోలీసింగ్ - నిఘా పటిష్టం....**

నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 'విజిబుల్ పోలీసింగ్' పక్కాగా అమలు కావాలని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

**-అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు...**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విధుల్లో ఎవరైనా అలసత్వం వహించినా లేదా విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వదార్ గృహాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

వరంగల్ సిటి ఏప్రిల్25 ప్రభాతవార్త



మహిళాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల రక్షా భవన్,స్వదార్ గృహాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి సంబంధిత సిడిపివో లు,సూపర్‌వైజర్లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వధార్ కేంద్రాలను నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ల ను పని తీరును అడిగి తెలుసుకున్నారు.ప్రతి సూపర్‌వైజర్ తగిన విధంగా,నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శిస్తు, ప్రభుత్వ సూచించిన సూచికల్లో స్పష్టమైన పురోగతిని నమోదు చేయాలని ఆదేశించారు.కేవలం రికార్డుల పరిమితి కాకుండా,భౌతిక పరిశీలనతో పాటు సేవల నాణ్యత,పిల్లల హాజరు, పోషణ స్థాయి, ప్రీ స్కూల్ కార్యకలాపాల అమలు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పనితీరులో నిరక్ష ్యం, లక్ష్యాలు సాధించడంలో వెనుకబడిన కొంతమంది సూపర్‌వైజర్ల పనితీరు పై అసంతృప్తి అసంతృప్తి వ్యక్తం చేస్తూ,వారి నుంచి తక్షణ వివరణ కోరారు.భవిష్యత్తులో ఇలాంటి నిరక్ష్యాన్లికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు .సిడిపివోలుతమ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, సేవల అమలు స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు బాలల భవిష్యత్తుకు పునాది వంటివని,గర్భిణీ లకు, బాలింతలకు అందించే పోషణ సేవలు నాణ్యతతో అందించాల్సిన బాధ్యత అందరిదీ అని పేర్కొన్నారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న కేంద్రాలను గుర్తించి,తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# దళిత రత్న గ్రహీత కంజర్ల మహేష్‌కు వర్ధన్నపేటలో ఘన సన్మానం

వర్ధన్నపేట/ఏప్రిల్ 25 ప్రభాత వార్త



ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వంచే దళిత రత్న అవార్డు అందుకున్న కంజర్ల మహేష్ భార్య మహశ్రీ దంపతులను వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా సన్మానించారు. ప్రజా సంక్షేమ పార్టీ అధ్యక్షుడు గబ్బెట బాబురావు వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ లా విద్యార్థిగా, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షునిగా మహేష్ దళిత హక్కుల కోసం పోరాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. మాస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, ఉత్సవాల కమిటీ చైర్మన్ మారపల్లి ఎల్లయ్య, నాయకులు మారుపట్ల అంజయ్య, ఐత సుధాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత డిప్లొమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తులు

వరంగల్ సిటి ఏప్రిల్25 ప్రభాతవార్త

కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజీ, హైదరాబాద్ నందు 3 సంవత్సరముల (6 సెమిస్టరులు)డిప్లొమా కోర్సుల్లో (60) సీట్ల ప్రవేశం కొరకు 10వ తరగతి తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారినుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.విద్యార్హతలు: ఈ కోర్సులో శిక్షణ కోరి అభ్యర్థులు 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను. వయస్సు 16072016 తేది నాటికి బిసి మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి (23) సంవత్సరములు వయస్సు ఉండవలెను.షెడ్యూల్ కులాలు/షెడ్యూల్ తెగల వారికి 25 సంవత్సరముల వరకు వయస్సు అనుమతించబడును. మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఇంగ్లీషుతో 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత. లేదా రెండవ సంవత్సరం లోకి లాటరల్ ఎంట్రీ కోసం ఎంపిసి లో 10+2 ఉత్తీర్ణత.మ్యాథమెటిక్స్,ఫిజిక్స్, మరియు కెమిస్ట్రీ ఎంపిసి సబ్జెక్టులతో 10+2 (ఇంటర్మీడియట్) పరీక్ష పూర్తి చేసిన అభ్యర్థులు లాటరల్ ఎంట్రీకి అర్హులు.ప్రత్యక్ష ప్రవేశం ఈ విద్యార్థులు డిప్లొమా ప్రోగ్రామలోని రెండవ సంవత్సరంలోకి నేరుగా ప్రవేశం పొందుతారు.అకడమిక్ మార్గం,దీని ద్వారా సైన్స్ నేపథ్యం ఉన్న అభ్యర్థులు మొదటి సంవత్సరాన్ని దాటవేసి, తక్కువ సమయంలో డిప్లొమాను పూర్తి చేయవచ్చు.స్టైపెండ్ వివరాలు: విద్యార్థుల చదువులకు మద్దతుగా, తెలంగాణ ప్రభుత్వం నెలవారి ఉపకార వేతనాన్ని అందిస్తుంది. మొత్తం నెలకు 2,500 (రుడు వెల ఐదు వందల రూపాయలు మాత్రమే) కాలవ్యవధి స్టైఫండ్ కోర్సు యొక్కమూడు సంవత్సరాల పాటు అందించబడుతుంది.అర్హత: కోర్సులో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థి ఈ ఆర్థిక సహాయాన్ని పొందేందుకు అర్హులు.దరఖాస్తు సమర్పణకు చివరి తేది. 15 మే 2026.పూర్తి వివరాలకు సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళీశాఖ వరంగల్ వారి కార్యాలయంలో సంప్రదించగలరు.

# ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యం

వర్ధన్నపేట/ఏప్రిల్ 25 ప్రభాత వార్త



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో వైద్య సిబ్బంది మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ చంద్ర మాట్లాడతూ 2030 నాటికి మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , మన పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న చోట యాంటీ లార్వల్ చర్యలు చేపట్టాలని, ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య, హెల్త్ అసిస్టెంట్లు మత్యాత్ రెడ్డి, ప్రేమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై గళమెత్తిన ఫెర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు

**-జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో వినతి అందజేత**

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు కట్కం అశోక్ నేతృత్వంలో అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ స్థాపకుడు మరియు గౌరవ అధ్యక్షులు యంసాని వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు నలిగేటి సతీష్ పాల్గొని తమ విధివిధానాలను వివరించారు. అనంతరం కాటారం మండల అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, మహాముత్తారం మండల అధ్యక్షుడు గట్టు సమ్మయ్య, మహదేవపూర్ మండల అధ్యక్షుడు కడార్ల శంకర్, భూపాలపల్లి మండల అధ్యక్షుడు ముప్పరపు ఎల్లారెడ్డి తమ ప్రాంతాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి ఒల్లాల రాంబాబు గౌడ్, కోశాధికారి కందుల శ్రీనివాస్, మరియు ముఖ్య సభ్యులు రాజేందర్, చంద్రమోహన్, గట్టు రమేష్, దోమ భాస్కర్, సంపత్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. తమ వినతులపై సానుకూలంగా స్పందించాలని, త్వరితగతిన చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# చిన్న కాళేశ్వరాన్ని నిర్వీర్యం చేసిన ద్రోహులు బిఆర్ఎస్ నాయకులు

**-పుట్ట మధు ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**-ఎస్సీసెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు**

మహదేవపూర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



కాటారంలో నిన్న బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై నిప్పులు చెరిగారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు శ్రీధర్‌బాబు ఎంతో ముందుచూపుతో 'చిన్న కాళేశ్వరం' ప్రాజెక్టును రూపకల్పన చేశారని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఈ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయడానికి తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వానికి, పుట్ట మధుకర్‌కు పదేళ్ల కాలం సరిపోలేదా అని ప్రశ్నించారు. కేవలం ప్రాజెక్టు పూర్తి చేస్తే శ్రీధర్ బాబుకు పేరు వస్తుందనే కుళ్లు ఉద్దేశంతో, కడుపులో విషం నింపుకొని పదేళ్లపాటు ప్రాజెక్టును పక్కన పెట్టారని ఆరోపించారు. పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న కమీషన్ల కక్కుర్తితో చిన్న కాళేశ్వరాన్ని గాలికొదిలేశారని, దీనివల్ల ఈ ప్రాంత ప్రజల నోట్లో మట్టి కొట్టారని రాజబాబు మండిపడ్డారు. ప్రాజెక్టును తెచ్చిన నాయకుడు శ్రీధర్ బాబు గారిపై విమర్శలు చేసే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదని హితవు పలికారు. ప్రజలకు ద్రోహం చేసినందుకు పుట్ట మధుకర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చిల్లర రాజకీయాలు, విమర్శలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై మాట్లాడాలి

**-ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ డిమాండ్**

**-పంప్‌హౌస్ వద్ద పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేసిన ఎస్సీసెల్ నాయకులు..**

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కాటారం మండల పంప్‌హౌస్ దగ్గర బిఆర్ఎస్ నాయకులు చిన్న కాళేశ్వరానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభలో ఎలాంటి హామీలు ఇవ్వలేదని కాటారం పంప్‌హౌస్ వద్ద పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పసుపు నీళ్లతో ఆ ప్రదేశాన్ని శుద్ధి చేశారు. కార్యక్రమానికి హాజరైన కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు



గద్దల రమేష్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ నాయకుల్లారా మీకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై మాట్లాడండి అని అన్నారు. అదే సభలో చిన్న కాళేశ్వరానికి భూమి సేకరణ కోసం 166.67 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారని అని అది మీ కంటికి కనిపించడం లేదా, సోయి లేక మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. అత్యంత తీవ్రంగా బిఆర్ఎస్ నాయకులను ఆరోపించిన రమేష్, కాటారం, మహాదేవపూర్, మలహార్, మహాముత్తారం మండల రైతులకు 45.232 ఎకరాలకు సాగునీరు అందుతోందని తెలిపారు. 'మీరు చదువుకున్న జ్ఞానులైతే పేపర్లో చూడండి, టీవీలు చూడండి అని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి కనిపిస్తుంది అని అన్నారు. చదువురాని మూర్ఖులకు ఇది కనిపించదన్నారు. ప్రతిరోజు శ్రీధర్ బాబు పేరు తలవనిదే బిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడదు అని ఆరోపించారు. కార్యక్రమంలో కాటారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్, ఉపాధ్యక్షులు దుర్గం రాజబాబు, బయ్యారం సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ధర్మసాగర్ సర్పంచ్ కాల్వ రాజు, అంకుషాపూర్ సర్పంచ్ సోదారి కల్పన-దేవేందర్, మండల యూత్ ఉపాధ్యక్షులు మేడిపల్లి కిరణ్, మాజీ సర్పంచ్ కోడి రవి, అక్కపాక మల్లయ్య, సురేందర్, యూత్ నాయకులు బీరెల్లి మహేష్, దేవేందర్, పొట్ట రమేష్, తోటపల్లి భరత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చెక్‌డ్యామ్‌లలో ఇసుక తొలగిపంపుతోనే జలకళ..

**-శాస్త్రీమ పద్ధతిలో డీ-సిల్టింగ్..**

**భూగర్భ జలాల పెంపునకు కలెక్టర్ ఆదేశం...**

**-పర్యావరణానికి భంగం కలగకుండా ఇసుక తవ్వకాలు చేపట్టాలి..**

**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు...**

**-ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరిక**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

చెక్‌డ్యామ్‌లలో పేరుకుపోయిన ఇసుకను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు భూగర్భ జలాల పునర్వ్యవ స్థీకరణకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలి పారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మల్హార్‌రావు మండలంలోని వివిధ చెక్‌డ్యామ్‌లలోని ఇసుకను డీసిల్టింగ్ ద్వారా తొలగించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. వల్లంకుంట గ్రామం వద్ద అడవిసోమనపల్లి చెక్‌డ్యామ్, మల్లారం గ్రామంలోని చిన్న ఓదెల చెక్‌డ్యామ్, తాడిచెర్ల గ్రామంలోని గోపాల్‌పూర్ మరియు ఖమ్మంపల్లి చెక్‌డ్యామ్‌లలో ఇసుక తొలగింపుపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, ఇసుక తవ్వకాల ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఏడీ జయరాజ్, డిపిఓ శ్రీలత, పెద్దపల్లి టిజీఎండిసి పిఓ విష్ణు వర్ధన్, ఇరిగేషన్ డీఈఈ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినీత్, ఎన్విరాన్మెంటల్ ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలి..

**-చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిదేనేపల్లి గ్రామపంచాయతీలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఉదయం వేళల్లోనే త్వరగా పనులకు హాజరై పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలని, తద్వారా పనికి తగిన పూర్తి వేతనం పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అనంతరం కూలీల దాహార్తిని తీర్చడానికి పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. కూలీలకు ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించేందుకు తన సొంత ఖర్చుతో మజ్జిగ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉపాధి పనుల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యురాలు సుశీల, యూత్ సభ్యులు ఎత్తిరాజ్, గణేష్, రాజశ్రీను మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నీటి సమస్యకు సత్వర పరిష్కారం

**-కాటారం సర్పంచ్ పంతకాని సడవలి ప్రత్యేక చొరవ**

కాటారం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డు (బెల్లంకొండ వాడ)లో నెలకొన్న తాగునీటి సమస్యకు స్థానిక సర్పంచ్ పంతకాని సడవలి తక్షణ పరిష్కారం చూపారు. గత కొద్ది రోజులుగా బెల్లంకొండ వాడలో బోర్ మోటార్ యొక్క స్టార్టర్ పాడవ్వడంతో కాలనీవాసులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు సమస్యను సర్పంచ్ పంతకాని సడవలి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన సర్పంచ్, కాలనీలో నీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణమే నూతన స్టార్టర్ బాక్సును ఏర్పాటు చేయించారు. చెప్పిన వెంటనే స్పందించి, యుద్ధప్రతిపాదికన నీటి సమస్యను పరిష్కరించినందుకు సర్పంచ్ సడవలికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో 11వ వార్డు సభ్యులు జాడి రాజేష్, మానేం రాజబాబు, బొమ్మ సమ్మిరెడ్డి, బెల్లంకొండ రాజయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నూతన డీవైఎస్‌డీవోను కలిసిన కిజామి స్పోర్ట్స్ అకాడమీ ప్రతినిధులు

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం కార్యాలయంలో జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారిగా (డీవైఎస్‌డీవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొత్త ప్రశాంత్‌ను కిజామి స్పోర్ట్స్ అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ గుడికందుల ధనరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాస్టర్ ధనరాజ్ క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను డీవైఎస్‌డీవో దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. క్రీడాకారుల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని, హనుమకొండ జిల్లాను క్రీడారంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందుకు క్రీడా అకాడమీలు, అసోసియేషన్లు సహకరించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిజామి స్పోర్ట్స్ అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్‌లు మేకల మానవ్, పొలుమారి ప్రఫుల్ల కుమార్, కొట్టే భానుచందర్, విజయ్, పొలుమారి ప్రమోద్, తుడుముల నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు

## దిగ్విజయంగా ఏడవ రోజు భద్రకాళి భద్రేశ్వర్ల బ్రహ్మోత్సవాలు

ఏప్రిల్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం ఏదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి 400 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు: స్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి గంధోత్సవం, సాయంకాలం సాలభంజిక వాహనం పై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మి క్రమంగా అలంకరించి ఊరేగింపు జరిపారు. అమ్మవారికి చందనోత్సవం జరుపడం వల్ల భక్తులకు శ్వాసకోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఏలాంటి రుగ్మతలు ఉండవు. సాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుంది. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూరుతాయి. విద్యా, ఐశ్వర్యం, పరాక్రమం, అధికారం అన్నీ సమకూరుతాయి. సామ్రాజ్యైశ్వర్యం కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లని త్రాగునీరు, అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత, చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, మూగా శ్రీనివాస్ రావులు పర్యవేక్షించారు. శనివారం కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన మున్నూరుకాపు సంఘం సభ్యులు వందలాదిగా వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ లు మేళతాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు, పూలు, పండ్లు, పసుపు,



కుంకుమలు అమ్మవారికి సమర్పించి పూజాదికములు నిర్వహించి అభిషేకములు నిర్వహింపజేశారు. నారీమణులు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించిన అనంతరం 2000 మంది భక్తులకు మహాన్నదానం గోపాల నవీన్ రాజ్ దాతగా వ్యవహరించి నిర్వహించారు. శనివారం కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ గైనేని రాజన్, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జారతి వెంకటేశ్వర్లు తొగరు క్రాంతి మూగ శ్రీనివాసరావు, మణికొండ వెంకటేశ్వర్లు, కొండూరి వినోద్ కుమార్, మీసాల ప్రకాష్, మూలా రాంమూర్తి, కార్పొరేటర్లు ప్రవీణ్, ముస్కుమల్ల అరుణసుధాకర్, పల్లం పద్మరవి, కేడల పద్మ జనార్ధన్, పగడాల సతీష్, బత్తుల నవీన్, కనుకుంట్ల రవికుమార్, శ్రీబక్కి రాజ్ కుమార్, పాటి శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం అమ్మవారి సాలభంజిక సేవ బంజార సమాజం ఆచార్య అజ్మీరా సీతారం నాయక్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆధ్వర్యవమున నిర్వహించబడింది. శనివారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి దంపతులు తదితరులున్నారు. పూజానంతరం కుడా చైర్మన్ దేవాలయం చుట్టూ నిర్మాణం జరుగుచున్న మాడవీధుల పురోగతిని అజిత్ రెడ్డి, భీంరావులను ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి, పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, బింగి సతీష్ తదితరులున్నారు

## నీటి ఎద్దడి నివారణ చర్యలు ముమ్మరం

ధర్మసాగర్ ఏప్రిల్ 25 (ప్రభాతవార్త )



:ముప్పారం గ్రామంలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణపై ప్రధాన దృష్టి సారిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. ముప్పారంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ రేణుక పరిశీలించారు. గ్రామంలో రూ. 31లక్షలతో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి నల్లా నీళ్లిచ్చే కార్యక్రమంలో భాగంగా పైపులైన్ల పునరుద్ధరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో ఎనిమిది చేతి పంపుల మరమ్మత్తులు పూర్తయ్యాయనీ, డ్రైనేజీలపై రాంపుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని రేణుక వివరించారు. త్వరలో విద్యుదీకరణ పనులు కూడా ప్రారంభించబోతున్నట్టు రేణుక చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్ వార్డు సభ్యులు శ్వేతా సాగర్ ఎత్తు రాజుల మల్లయ్య కందుకూరి విజయ్ చందర్ చిట్యాల, సునీత బాలస్వామి, నరేంద్ర రాజేష్ తో పాటు గ్రామ కార్యదర్శి ఆకార సురేష్ పాల్గొన్నారు

## మన మండలం మన కళాశాలలో చేరండి కడియం శ్రీహరి కావ్య పిలుపు

ధర్మసాగర్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త):

ప్రభుత్వ కళాశాల విద్యార్థులే ప్రతిభ, సృజనాత్మకత, సామాజిక బాధ్యత కలిగి ఉంటారని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార కరపత్రాన్ని తన కార్యాలయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఆవిష్కరించారు. 1999లో తాను స్థాపించిన ఈ కళాశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఇంటర్ విద్య అందడం సంతోషకరమన్నారు. ఎన్‌సీసీ, నాణ్యమైన విద్య, మంచి ఫలితాలు కళాశాల ప్రత్యేకతలని పేర్కొన్నారు. త్వరలో ఆధునిక సౌకర్యాలతో నూతన భవనం, క్రీడా సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఉచిత విద్య, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు ఉన్న ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలని పిలుపునిచ్చారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ



కడియం ఫౌండేషన్, వంశీరెడ్డి ఫౌండేషన్, నిట్ వరంగల్ పూర్వ విద్యార్థుల సహకారంతో ఉన్నత విద్యకు శిక్షణ, ఆర్థిక సహాయం అందుతుందన్నారు. బాలికలకు ఉచిత రవాణా, హెల్త్ కిట్లు అందిస్తున్నామని తెలిపారు. ధర్మసాగర్, వేలేరు, కాజీపేట మండల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, టీజీఓ రాష్ట్ర నేతలు అన్నమనేని జగన్మోహన్ రావు, కోల రాజేష్ కుమార్ గౌడ్, అధ్యాపకులు రాములు, మంజుల, ప్రభాకర్, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ గణేష్ పాల్గొన్నారు.

## గణనపై మున్సిపల్ సిబ్బందికి అవగాహన

తిరుమలగిరి ఏప్రిల్ 25 ప్రభాతవార్త.

సెన్సస్ 2027 లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ఉన్నందున మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల గణన ఎవ్వరికి వారు ఈ లింకు ద్వారా. నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు పై లింక్ లో స్వీయ గణన స్వచ్ఛందంగా ఎవరికి వారు వారి కుటుంబ గణన ను ఆన్లైన్ లో చేసుకోగలరు. ఆన్లైన్ చివరలో వచ్చిన బీ తో ప్రారంభం అయిన ఐడి నెంబర్ ను భద్రపరచుకోగలరు. ఆయన సూచించారు తదుపరి ఎనుమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడి నెంబర్ చెప్పి మీ వివరాలను అప్రూవ్ చేసుకోగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ , ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ రాజు నికిత అఖిల రాములు యాదగిరి సంపత్ మున్సిపల్ సిబ్బంది వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ జూనియర్ కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి

ఏప్రిల్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కాలేజీల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో హన్మకొండ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి (డిఐఈఓ) కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ హరిత కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహ్ రావు మాట్లాడుతూ ఇటీవల పదవ తరగతి పూర్తి చేసిన గ్రామీణ ప్రాంత విద్యార్థి తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని పదవ తరగతి ఫలితాలు వెలువడక ముందే ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్ల ను అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్యాశాఖ అధికారులు ,రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కాలేజీ పేరిట పర్మిషన్ తీసుకొని 4 నుంచి 10 కి పైగా అదనపు బ్రాంచ్ లు ఎలాంటి అనుమతులు లేకుండా నెలకొల్పుకుంటూ ప్రభుత్వాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను అడ్మిషన్ చేయించుకునే ముందు ఎలాంటి అదనపు ఫీజులు తీసుకోమని, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్వహిస్తూ అనేక అబద్దాలతో కూడిన మోసపూరిత మాయమాటలు చెప్పి తీరా అడ్మిషన్ చేయించుకున్న తర్వాత అడ్మిషన్ ఫీజు, ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్, పరీక్ష, ప్రాక్టికల్, వెల్కమ్ మరియు ఫేర్వెల్ పార్టీ, మెటీరియల్, ఐఐటి జేఈఈ



మెయిన్స్, నీట్ కోచింగ్ అంటూ విద్యార్థులను ఫీజుల పేరిట పీల్చి పిప్పి చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఇంటర్ విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముందస్తు అడ్మిషన్ లు చేపడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పర్మిషన్ లేకుండా అదనపు బ్రాంచ్ లను నిర్వహిస్తున్న ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ నియమ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ కాలేజీల గుర్తింపుని తక్షణమే రద్దు చేయాలని, అనుమతి లేకుండా అపార్ట్మెంట్లలో కొనసాగుతున్న కాలేజీలను, వాటికి అనుబంధంగా నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ హాస్టల్స్ ను వెంటనే సీజ్ చేయాలని, ప్రైవేట్ కాలేజీల్లో అధిక ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్‌హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ వి. కావ్య, కో కన్వీనర్ పి. అనూష, జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, స్వాతి, సద్దాం తదితరులు పాల్గొన్నారు